ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుండి 8.30 వరకు
సా.4 గం.నుండి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుండి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

సంపుటి-1 | సంచిక - 179 | ఆదివారం 29 మార్చి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

## సుప్రియ కేసులో పోలీసులకు పేర్ని సవాల్



అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపారన్న ఆరోపణ..

దాడి చేసినట్లు నిరూపిస్తే మాటలు వెనక్కి తీసుకుంటానని వెల్లడి..

**విజయవాడ(తెలుగోడు), మార్చి 28 :**

సుప్రియపై నమోదైన కేసు విషయంలో రాష్ట్ర పోలీసుల వ్యవహారంపై మాజీ మంత్రివర్యుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా కేసు నమోదు చేసి జైలుకు పంపారని ఆరోపిస్తూ, నిజంగా సుప్రియ పోలీసులపై దాడి చేసినట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. అలా నిరూపిస్తే తాను చెప్పిన మాటలన్నింటినీ వెనక్కి తీసుకుంటానని స్పష్టం చేశారు. ఇటీవల మీడియాతో మాట్లాడుతూ, జైలులో సుప్రియను పరామర్శించినట్లు తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ఆధారంగా తాను మాట్లాడానని పేర్కొన్నారు. పామర్రు పోలీస్ కేంద్రంలో కొంతమంది 2లో

## రాష్ట్రానికి ఒక్కటే రాజధాని



గతంలో మూడు రాజధానుల పేరిట వైసిపి నాటకాలు..

భూములు ఇచ్చిన రైతులను కేసులతో హింసించారు..

బలమైన నాయకుడు చంద్రబాబు వల్లనే అభివృద్ధి సాధ్యం..

అందుకే కూటమి కట్టి ఎన్నికల్లో పోటీ చేశాం..

అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్...

**అమరావతి(తెలుగోడు), మార్చి 28 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చంద్రబాబులాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిపై చర్చలో శనివారం పవన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు.. ఏపీ వేరు అనే భావన మాకెప్పుడూ లేదు. 2లో



# అమరావతే రాజధాని

- అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన ప్రభుత్వం..
- రాజధానికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి..
- రాష్ట్ర సమగ్రాభివృద్ధికి స్థిర నిర్ణయం..
- రాజధాని రక్షణకు అన్ని చర్యలు..
- చారిత్రాత్మక నిర్ణయమన్న సభాపతి..
- గైర్హాజరైన ప్రతిపక్షంపై తీవ్ర విమర్శలు..
- అమరావతి కోసం రైతుల త్యాగాలు అమోఘం..
- గతంలో నిలిచిపోయిన అభివృద్ధిపై విమర్శలు..

**అమరావతి(తెలుగోడు), మార్చి 28 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ అసెంబ్లీలో ప్రభుత్వం కీలక తీర్మానం ప్రవేశపెట్టింది. రాజధానికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ తీసుకువచ్చిన ఈ తీర్మానం రాష్ట్ర రాజకీయాలలో ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం స్పష్టమైన, స్థిరమైన నిర్ణయం అవసరమని ప్రభుత్వం అభిప్రాయపడింది. రాజధానికి అవసరమైన అన్ని రక్షణాత్మక చర్యలు తీసుకునే దిశగా కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది.రాష్ట్ర విభజన అనంతరం రాజధాని అంశంపై ఏర్పడిన అనిశ్చితి రాష్ట్ర ప్రగతికి ఆటంకంగా మారిందని ప్రభుత్వం పేర్కొంది. విభజన చట్టంలోని సంబంధిత నిబంధనలకు తగిన సవరణలు చేస్తే రాజధాని విషయంలో స్పష్టతతో పాటు స్థిరత్వం కూడా వస్తుందని వివరించింది. ఈ దిశగా కేంద్రంతో చర్చలు జరిపి అనుకూల వాతావరణం ఏర్పడినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో తీర్మానం ఆమోదం పొందడం కీలకంగా మారింది.తీర్మానం ప్రవేశపెట్టే ముందు సభాపతి మాట్లాడుతూ ఇది చారిత్రాత్మక సందర్భమని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల ఆశయాలను ప్రతిబింబించే నిర్ణయం ఇదేనని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సభకు హాజరు కాని ప్రతిపక్ష సభ్యుల తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై చర్చించాల్సిన సమయంలో గైర్హాజరు కావడం బాధాకరమని అన్నారు.రాష్ట్ర విభజన సమయంలో రాజధాని ఏర్పాటుపై తీసుకున్న నిర్ణయాలను గుర్తుచేసుకుంటూ ప్రభుత్వం అమరావతిని భౌగోళికంగా అనుకూల ప్రాంతంగా ఎంపిక చేసినట్లు వివరించింది. ఈ నిర్ణయానికి గౌరవంగా రైతులు స్వచ్ఛందంగా భూములు సమర్పించి సహకరించారని గుర్తుచేసింది. రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ తరువాత కాలంలో అవి నిలిచిపోయాయని పేర్కొంది. దీని వల్ల రాష్ట్ర అభివృద్ధి వెనుకబడిందని విమర్శించింది.రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రభుత్వం తెలిపింది. అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో వారు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులను గుర్తు 2లో

## నమ్మిన సిద్ధాంతం కోసం చంద్రబాబు ఆరాటం



అమరావతి కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డ బాబు

ఉమ్మడి ఎపిలోనూ మొక్కవోని ధైర్యంతో పని

అసెంబ్లీలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి(తెలుగోడు), మార్చి 28 :**

తెలుగుజాతికి చరిత్రలో ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. రాష్ట్ర విభజన జరుగుతున్న సమయంలో తమలాంటి వారు ఆ సభలో ఉన్నారని, తెలుగుజాతి బాగుండాలని చంద్రబాబు పడిన తపన తాము చూశామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.చంద్రబాబు ఎప్పుడూ నిబ్బరం కోల్పోలేదని తెలిపారు. సీఎంగా ఉండి కూడా బస్సులో పడుకున్నారు. ఈ కార్యాలయాన్ని సీఎం కార్యాలయంగా చేసుకుని పని చేశారు. 53 సంవత్సరాలు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న వ్యక్తి చంద్రబాబు. అవతల వైపు ఎంతమంది మారినా.. ఇటువైపు చంద్రబాబు ఒక్కరే నిలబడ్డారు. రాష్ట్రం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. 1995-2004 మధ్య చంద్రబాబు తెచ్చిన 63 ప్రాజెక్టుల్లో.. 2004 తర్వాత వైఎస్ 62 ప్రాజెక్టులను కొనసాగించారు. కానీ, జగన్ మాత్రం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలన్నింటినీ తిరగదోడారని మండిపడ్డారు. జగన్ 2లో

## అమరావతి రైతుల సుదీర్ఘ పోరు మరువలేనిది



అమరావతిని అవమానించిన ఘనుడు జగన్..

ఆనాటి పాపాలను ఇంకా ఎలా మరచిపోగలం..

అసెంబ్లీలో హోంమంత్రి అనిత ఆవేదన

**అమరావతి(తెలుగోడు), మార్చి 28 :**

అమరావతి శాతకర్ణి పాలనలో మహిళలకు ఎంతో గౌరవం దక్కిందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాసనసభలో హోంమంత్రి మాట్లాడుతూ... అమరావతిని వైసీపీ వారు 'వేశ్యల రాజధాని' అని అవమానకరంగా వ్యాఖ్యానించడం ఎంతో బాధించిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా అమరావతి రైతులు 1631 రోజుల పాటు పోరాడారని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఇది అత్యంత సుదీర్ఘ కాలం జరిగిన పోరాటం అని వివరించారు. ఈ ఉద్యమంలో చంటి బిడ్డలను ఎత్తుకుని, గర్భిణిలు, వృద్ధ మహిళలు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాడారని హోంమంత్రి గుర్తు చేశారు. ఆనాటి రైతులు చేసిన ఆ మహా పోరాటాన్ని కొనసాగించేలా ఈనాటి అసెంబ్లీ తీర్మానం ఉంటుందని అనిత అన్నారు. అమరావతిని కాపాడుకున్న ఈ చరిత్ర భావితరాలకు తెలియాలన్నారు. ఉద్యమ సమయంలో మహిళలపై 2లో

## రాజధానిపై వైసీపీకి అవగాహనే లేదు



వైసీపీలో సజ్జల స్థానం ఏంటో ఎవరికీ తెలియదు..

రాజధానిపై వైసీపీ నాయకుల వైఖరేంటో ..

మంత్రి నారా లోకేష్ ఘాటు విమర్శలు..

**అమరావతి(తెలుగోడు), మార్చి 28 :**

అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా చట్టబద్ధత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తున్న నేపథ్యంలో వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ సజ్జల జ్ఞానం ఎంతవరకు ఉందో అందరికీ తెలిసిందేనని, వైసీపీలో ఆయన పాత్ర ఏమిటో ప్రజలే నిర్ణయించాలన్నారు. అమరావతి అంశంపై వైసీపీ నిజమైన వైఖరి ఏమిటో స్పష్టంగా బయటపడుతోందని వ్యాఖ్యానించారు.శనివారం రోజు ఏపీ అసెంబ్లీలో అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ తీర్మానం ప్రవేశపెడుతున్నామని మంత్రి తెలిపారు. ఈ తీర్మానాన్ని రాత్రికే ఢిల్లీకి పంపించనున్నట్లు చెప్పారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని, ఏప్రిల్ 1వ తేదీన కేంద్ర కేబినెట్ ఆమోదం పొందే అవకాశముందని పేర్కొన్నారు. ఆ తర్వాత ఏప్రిల్ 2లో

## మేం చెప్పినట్లు విని తీరాలి



**టెహ్రాన్(తెలుగోడు), మార్చి 28 :**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ గట్టిగా ప్రతిస్పందిస్తున్నదని ఆయన తెలిపారు. గల్ఫ్ ప్రాంత దేశాలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేస్తూ, తమ గగనతలాలను విదేశీ దాడులకు వినియోగించనివ్వకూడదని సూచించారు. ప్రాంతంలో ప్రశాంతత నెలకొనాలంటే తమ మాట వినాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.ఇరాన్‌పై దాడులు కొనసాగితే తమ దేశం మౌనంగా ఉండబోదని, మౌలిక సదుపాయాలు, అణు కేంద్రాలు, ఆర్థిక వనరులపై దాడులు జరిగితే తీవ్రంగా ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. శత్రు స్థావరాలు పూర్తిగా ధ్వంసం అయ్యే వరకు దాడులు ఆపబోమని స్పష్టం చేశారు. శత్రువులకు సహకరించే దేశాలను కూడా వదలబోమని కఠినంగా పేర్కొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో మరో విమానాశ్రయం



జేవర్‌లో దేశంలోనే అతిపెద్ద విమనాశ్రాయం..

ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ..

నోయిడా మూఢనమ్మకాన్ని చెరిపేసామని వ్యాఖ్య..

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు..

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), మార్చి 28 :**

మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈసందర్భంగా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు.విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో 2లో

## అయోధ్య యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం

అగ్నికి ఆహుతి అయిన పందిళ్లు ప్రమాదంలో ప్రాణనష్టం లేదు..



**అయోధ్య (తెలుగోడు),మార్చి 28 :**

అయోధ్యలోని యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజ్‌ఘాట్‌లో బటి బాబా ఆశ్రమం సమీపంలో ఉన్న మహాలక్ష్మి నారాయణ యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. పెద్ద పెద్ద పందిళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. భారీ ఎత్తున మంటలు ఎగిసి పడ్డాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. 10 అగ్నిమాపక వాహనాలు రెండు గంటల్లోనే మంటలను అదుపులోకి తెచ్చాయి. అగ్ని ప్రమాదంలో ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని ఉత్తర 2లో

## జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుంటా



గతంలో ఉమ్మడి ఎపిలో అనేక కార్యక్రమాలు చేపట్టా..

వారికి ప్రాధాన్యక్రమంలో భూములు ఇస్తాను..


సోషల్ మీడియా వ్యక్తిత్వ హననంపై ఆందోళన..

ఐజెయూ సమవేశంలో సిఎం చంద్రబాబు...

**విజయవాడ(తెలుగోడు),మార్చి 28 :**

జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడడంలో తానే ముందున్నానని, ఉమ్మడి ఎపిలో అయినా, విభజిత ఎపిలో అయినా అనేక సంక్షేమ చర్యలు చేపట్టామని సిఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలోని తుమ్మల పల్లి కళాక్షేత్రంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ 11వ ప్లీనరీ సమావేశాల ప్రారంభ కార్యక్రమంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి కాలంలో సోషల్ మీడియా ఓ పెద్ద సవాలుగా మారిందని అన్నారు. కొందరు వ్యక్తులు కేవలం అసభ్యకరమైన 2లో

## భూతల దాడులు చేసే ఉద్దేశం లేదు



**వాషింగ్టన్ (తెలుగోడు),మార్చి 28 :**

ఇరాన్‌పై కొనసాగుతున్న యుద్ధాన్ని అనుకున్న సమయం కంటే ముందే ముగిస్తామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తెలిపారు. భూతల దాడులు చేయాల్సిన అవసరం లేకుండానే తమ లక్ష్యాలను సాధిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న దాడులు మరో రెండు మూడు వారాల్లో పూర్తవుతాయని, అప్పటికి టెహ్రాన్ పూర్తిగా బలహీనపడుతుందని పేర్కొన్నారు.ఫ్రాన్స్‌లో జీ-7 దేశాల ప్రతినిధులతో సమావేశం అనంతరం మాట్లాడిన ఆయన, హోర్ముజ్ ప్రాంతంలో చమురు రవాణాపై ఇరాన్ విధించే సుంకాలను అడ్డుకోవడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు.



మూల విభజన జీరో వేస్ట్ లైఫ్‌స్టైల్స్ థీమ్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## అభివృద్ధికి బాటలు వేస్తున్న ప్రభుత్వాలు

### డిడిఓ విజయలక్ష్మి ..

**పామిడి (తెలుగోడు), మార్చి 28 :**
ప్రభుత్వాలు అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని, ఈ క్రమంలో స్వచ్ఛతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డిడిఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలోని గ్రామపంచాయతీ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మూల విభజన జీరో వేస్ట్ లైఫ్‌స్టైల్స్ థీమ్‌పై అవగాహన కల్పించారు. గ్రామాల్లో పరిశుభ్రత, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతిక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతిఇంటిలో 100 శాతం తడి చెత్త పొడి చెత్తను వేరు చేయటం, ఇంటిలో కంపోస్టింగ్, పాఠశాలలు, కార్యాలయాల్లో జీరో వేస్ట్ నిర్వహణపై వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ తేజోష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమనాయుడు, పి. కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్టుయార్డు మాజీ ఛైర్మెన్ కత్రిమల ప్రభాకరచౌదరీ, నగరపంచాయతీ మాజీ ఛైర్మెన్ గౌసుపీర, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ జింకల సంజీవకుమార్, మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, బీజేపీ అధ్యక్ష కార్యదర్శులు అంజినాయక్, కుమారస్వామి, గ్రామపంచాయతీ సచివాలయాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



నేత్రపర్వంగా సాగిన ఎర్రగుంట రంగనాథ స్వామి రథోత్సవం

## నేత్రపర్వంగా యణ్ణేరంగనాథస్వామి రథోత్సవం

**కనేకల్ (తెలుగోడు), మార్చి 28 :**
మండలం పరిధిలోని యర్రగుంట గ్రామంలో వెలసిన ప్రసిద్ధి గాంచిన శ్రీ శ్రీ యణ్ణేరంగనాథ స్వామి రథోత్సవ వేడుకలు శనివారం నేత్రపర్వంగా జరిగాయి. ప్రతి సంవత్సరం లాగానే ఈసంవత్సరం కూడా రథోత్సవం అత్యంత వైభవం గా జరిగింది.ముందుగా ఆలయం లోని యణ్ణేరంగనాథ తాత స్వాములను వేకువ జామునే ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. అనంతరం మడుగు రథంను లాగారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో శ్రీ శ్రీ ఎణ్ణేరంగా నాథ స్వామి ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసి రథోత్సవంలో ఉంచి ఆలయ పెద్దలు, కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, గుమ్మడికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని సందర్శించి స్వామివారికి కొబ్బరికాయలు సమర్పించి కర్పూర నీరజనాలు అర్పించారు. వచ్చిన భక్తులకు ఎర్రగుంట ఊరువాకిలి ఫ్యామిలీ వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం నిర్వహించిన భక్తాదులు

## స్వచ్ఛరథం ప్రారంభం

**బెళగుప్ప (తెలుగోడు), మార్చి 28 :**
ప్రభుత్వం చెత్తకు సరుకులు అనే కొత్త నినాదంతో స్వచ్ఛ రథాన్ని తీసుకొచ్చిందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రతి నాలుగవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా అధికారులు, నాయకులు స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వము చెత్తకు సరుకులు అనే నినాదంతో ప్రభుత్వం స్వచ్ఛరథాన్ని తీసుకొచ్చిందని ఇందులో భాగంగా ప్రజలు ప్లాస్టిక్, ఇనుము, అల్యూమినియం, పాత పుస్తకాలు, బాటిల్స్ అట్టపెట్టెలు, తదితర పునర్వినియోగ వ్యర్థాలను అందజేసి వాటి విలువకు సమానమైన గృహ అవసరకులు పొందవచ్చునని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున డిప్యూటీ ఎంపీడీవో గోపాల్, ఏపీవో మురళీకృష్ణ,పంచాయతీ కార్యదర్శి మంజునాథ్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.






స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున ఇతర అధికారులు

# ఆర్.డీ.టీకి ఎఫ్.సి.ఆర్.ఏ అనుమతి ఇవ్వడం సంతోషకరం

## మాంచో ఫెర్రర్ దంపతులకు అభినందనలు.. మాజీ శాసనసభ్యులు జేసీ ప్రభాకర్ రెడ్డి..

**తాడిపత్రి (తెలుగోడు), మార్చి 28 :**
జిల్లాలోని పేద ప్రజలకు అండగా నిలుస్తూ దశాబ్దాలుగా సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్.డీ.టీ)కు కేంద్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఆర్.ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) అనుమతులు మంజూరు చేయడం అత్యంత ఆనందదాయకమని తాడిపత్రి మాజీ శాసనసభ్యులు జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి నుండి శనివారం జేసీ ప్రభాకర్ రెడ్డి భారీ ఎత్తున అనుచరులతో కలిసి అనంతపురంలోని ఆర్.డీ.టీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఆర్.డీ.టీ సంస్థ ప్రతినిధులు మాంచో ఫెర్రర్, విషాల ఫెర్రర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.డీ.టీ కార్యాలయంలో సంతోషకర వాతావరణంలో



మంచో ఫెర్రర్, విషాల ఫెర్రర్ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ ప్రభాకర్ రెడ్డి




జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా చేయించిన కేక్

మాంచో ఫెర్రర్, విషాల ఫెర్రర్ దంపతులతో కలిసి జేసీ ప్రభాకర్ రెడ్డి కేక్ కట్ చేశారు. విషాల ఫెర్రర్‌కు ప్రత్యేక కానుక అందజేశారు.
ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్.డీ.టీ సంస్థ అనంతపురం జిల్లాలో విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, క్రీడలు వంటి అనేక రంగాల్లో చేసిన సేవలు అపారమని కొనియాడారు. ముఖ్యంగా పేదలు, రైతులు, వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఆర్.డీ.టీ సంస్థ కీలక పాత్ర పోషించిందన్నారు. ఎఫ్.సి.ఆర్.ఏ అనుమతులు రావడం వల్ల విదేశీ నిధులను సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం కలుగుతుందని, దీని ద్వారా ఆర్.డీ.టీ సంస్థ సేవలను మరింతగా విస్తరించి జిల్లాలోని మరింత మంది పేదలకు చేరవేయవచ్చని అభిప్రాయపడ్డారు. ఆర్.డీ.టీ వంటి సేవా సంస్థలు ప్రభుత్వంతో పాటు సమాజ అభివృద్ధికి సహకరించడం ఎంతో అవసరమని, భవిష్యత్తులో కూడా ఈ సంస్థ మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డీ.టీ సిబ్బంది, జేసీ అనుచరులు,అభిమానులు పాల్గొన్నారు.





మంచో ఫెర్రర్, విషాల ఫెర్రర్‌తో కలిసి కేక్ కట్ చేస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి. విషాల ఫెర్రర్‌కు కానుక అందజేస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి


# సకాలంలో స్థానిక సంస్థలఎన్నికలు నిర్వహించకపోవడం అప్రజాస్వామికం

## నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోన్న రాష్ట్ర ఎన్నికల కమిషన్ .. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి..

**తాడిపత్రి (తెలుగోడు), మార్చి 28 :**
రాష్ట్రంలో స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం అప్రజాస్వామికమే కాకుండా చట్టవిరుద్ధం, రాజ్యాంగ ఉల్లంఘనగా పరిగణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తాడిపత్రి ఆర్ అండ్ బీ అతిథి గృహంలో శనివారం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు డి.ఆర్. నజీర్ అహమ్మద్, మాజీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నాగిరెడ్డిలు డాక్టర్ తులసి రెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం వైఖరిపై ఘాటు విమర్శలు చేశారు.
రాష్ట్రంలో ప్రస్తుతం 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 78 పురపాలక సంఘాలు, 29 నగర పంచాయతీలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలకు 2026 మార్చి 17తో పాలకవర్గాల కాలపరిమితి ముగిసిందని, మార్చి 18 నుండి ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చినట్టు పేర్కొన్నారు. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం, స్థానిక సంస్థల పాలకవర్గాల కాలపరిమితి ముగిసేలోపు ఎన్నికలు నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల కమిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని తులసి రెడ్డి గుర్తుచేశారు. కానీ ఈ బాధ్యతను ప్రభుత్వం విస్మరించిందని, ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యయని విమర్శించారు.
ఇక గ్రామీణ ప్రాంతాల విషయానికి వస్తే రాష్ట్రంలో 13,324 గ్రామపంచాయతీలు ఉన్నాయని, వాటి పాలకవర్గాల కాలపరిమితి 2026 ఏప్రిల్ 2తో ముగుస్తుందని తెలిపారు. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఈ గడువు లోపలే ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలకు కూడా ప్రత్యేక అధికారులను నియమించే యోచనలో ప్రభుత్వం ఉందని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. అలాగే రాష్ట్రంలో 13 జిల్లా పరిషత్తులు, 688 మండల ప్రజా పరిషత్తులు ఉన్నాయని, వీటి కాలపరిమితి 2026 సెప్టెంబర్ 24తో ముగుస్తుందని పేర్కొన్నారు. ఆ గడువు లోపు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రభుత్వం నుండి స్పష్టమైన సంకేతాలు కనిపించడం లేదన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించకపోవడం కూడా దురదృష్టకరమని, నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోతే కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు నిలిచిపోయే ప్రమాదం ఉందని, దాంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. దీని వల్ల అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. అందువల్ల వెంటనే మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని, అలాగే జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులకు సెప్టెంబర్ 24 లోపల ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి



తులసిరెడ్డిని సత్కరించిన తాడిపత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు

# కార్పొరేట్ కళాశాల వద్దు.. ప్రభుత్వ కళాశాల ముద్దు

## ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రచారం..

**గుత్తి (తెలుగోడు), మార్చి 28 :**
పిల్లలను ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో కాకుండా ప్రభుత్వ కళాశాలలో చేర్పించే విధంగా ఆలోచించాలని కోరుతూ శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుత్తి పట్టణంలో పదవ తరగతి పరీక్ష సెంటర్ వద్ద కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ యాదవ్ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలో వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ పిల్లలను చదువు పేరుతో మానసిక ఒత్తిడికి గురిచేస్తూ ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అలాంటి కళాశాలలో చేర్పించకుండా విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని అందులో భాగంగానే ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో చదువు పేరుతో మానసిక ఒత్తిడి తట్టుకోలేక ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అందువలన పిల్లలు వాళ్లు ఎక్కడైతే చదవాలనుకుంటున్నారో అక్కడే చేర్పించే విధంగా తల్లిదండ్రులు ఆలోచించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చరణ్, ఉమేష్,థామస్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



పామిడి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రాఘవేంద్రప్ప

## పామిడి ఎస్ఐగా రాఘవేంద్రప్ప


**పామిడి (తెలుగోడు), మార్చి 28 :**
పామిడి ఎస్ఐగా రాఘవేంద్రప్ప శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటికే ఇక్కడ ఎస్ఐగా రవిప్రసాద్ విధులు నిర్వహిస్తుండగా అనంతపురం వీఆర్ లో ఉన్నటువంటి రాఘవేంద్రప్పను మరో ఎస్ఐగా పోలీసు ఉన్నతాధికారులు నియమించటం గమనార్హం. ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రాఘవేంద్రప్ప మాట్లాడుతూ అసాంఘీక కార్యకళాపాలను నిర్మూలిస్తూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుతామని తెలిపారు. పిర్యాదుదారుల సమస్యలపై తక్షణం స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎవరైనా అల్లర్లను సృష్టిస్తే ఎంతటివరైనా చర్యలు తప్పవని ఎస్ఐ రాఘవేంద్రప్ప హెచ్చరించారు.



అమ్మవారికి వడిబియ్యం సమర్పిస్తున్న మహిళలు

## శ్రీ అనంతేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), మార్చి 28 :**
శ్రీశ్రీశ్రీ శివ బాలయోగి మహరాజ్ ఆశ్రమం మహిళా మండలి ఆధ్వర్యంలో వసంత నవరాత్రులు పదవరోజు విజయ(దశమి) చివరి రోజు ముగింపు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా.నిర్వహించారు. శ్రీ అనంతేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. భక్తుల స్వహస్తములతో అమ్మవారికి వడి బియ్యం, సహస్ర గాజులతో అమ్మవారికి అర్చన అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, 35 రకముల పుష్పములతో పుష్పార్చన భక్తుల స్వహస్తములతో అమ్మవారికి సమర్పించారు. దేవి ఖడ్గమాల స్తోత్రం మణిద్వీప వర్ణన, సౌందర్యలహరి పారాయణం, హనుమాన్ చాలీసా,గోవింద నామాలు,శ్రీరామ నామాలు పఠించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాద మరియు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జూటూరు అరవింద్ వైస్ ప్రెసిడెంట్ రత్నగిరి దేవరాజు , సెక్రటరీ కలవల మల్లికార్జున సురేష్ , ట్రెజరర్ ప్రసాద్ మహేష్ బాబు,సుబ్బారావు లక్ష్మీనారాయణ , భాను , చెన్నకేశవులు , విశ్వనాథం పాల్గొన్నారు.



సింహ వాహనంపై దర్శనమిచ్చిన జానకీ వల్లభుడు

## సింహ వాహనంపై సాక్షాత్కరించిన రామభద్రుడు

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), మార్చి 28 :**
నగరంలోని ఒకటో రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా సింహ వాహనమును అధిరోహించి భక్తులకు సాక్షాత్కరించారు. ఉదయం ఆలయంలో విశేష పూజలను నిర్వహించారు. సాయంత్రం రామయ్య బంగారు ఆభరణాలతో ధను ధారణలతో పట్టు పీతాంబరాలతో అలంకరించుకొని సింహ వాహనంపై అధిరోహించి పురజనులకు సాక్షాత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో నాగేంద్రుడు, ఛైర్మన్ నరేంద్ర చౌదరి ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఉగ్ర కదలికలపై ప్రభుత్వం సీరియస్

### బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్..

**విజయవాడ, మార్చి 28:**
బెజవాడ కేంద్రంగా దర్యాప్తు ప్రారంభమై ఇతర ప్రాంతాల తో సహా 12మంది అరెస్టు అయిన నేపథ్యం పరిశీలిస్తే ఎటువంటి సమాచారం తెలిసిన ప్రభుత్వానికి సమాచారం అందించడానికి పౌరులు సిద్ధంగా ఉండాలని ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ పిలుపు ఇచ్చారు.రాయచోటి సంఘటన తర్వాత ఉగ్ర కదలికల వివిధ రూపాల్లో బయట పడుతున్నాయన్నారు. గతంలో విజయవాడ కేంద్రంగా రొహింగ్యాలు పట్టుబడి న సంఘటనలు కూడా చూసామని, అయితే తాజాగా సోషల్ మీడియా మాధ్యమంగా ఉగ్ర భావజాలాన్ని విస్తరింప చేసే ముఠా ను దర్యాప్తు సంస్థలు అరెస్టు చేసిన నేపథ్యంలో పౌరులు భాద్యతలు పెంచుకోవాలన్నారు.


నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

## పేకాట స్థావరంపై దాడి.. ఐదుగురి అరెస్టు

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు.. ఎస్సై సతీష్ కుమార్ హెచ్చరిక..**

**నల్లమాడ (తెలుగోడు), మార్చి 28 :**
జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నల్లమాడ పోలీసు సిబ్బంది పేకాట స్థావరంపై ఆకస్మిక దాడులు నిర్వహించి ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ ఘటన నల్లమాడ మండలంలోని చౌటుకుంటపల్లి గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. పేకాట జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా నల్లమాడ ఎస్సై సతీష్ కుమార్ తమ సిబ్బందితో కలిసి వెంటనే పేకాట స్థావరంపై దాడులు నిర్వహించార. పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.7,030 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అరెస్టు చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు.
ఈ సందర్భంగా ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ నల్లమాడ మండలంలో పేకాట, మట్కా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు . ఎక్కడైనా ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇస్తూ, భయపడకుండా ముందుకు రావాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంఘవిద్రోహ శక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సతీష్ కుమార్ హెచ్చరించారు.


జూదమాడుతున్న పదిమందిని అదుపులోకి తీసుకున్న ఎస్ఐ గౌతమి

## పదిమంది జూదరుల అరెస్టు

**వారి నుంచి 10,130 రూపాయలు స్వాధీనం ..**

**రొళ్ల (తెలుగోడు), మార్చి 28 :**
మండలం లోని కె. బ్యాడిగేరా గ్రామ శివారులో జూదమాడుతున్న పదిమంది ని అదుపులోకి తీసుకొని వారి నుంచి 10,130 రూపాయలు స్వాధీనం చేసుకొనట్లు ఎస్ ఐ గౌతమి తెలిపారు. కె బ్యాడిగేర గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో వెళ్లి స్థావరంపై దాడి చేసి పదిమందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 10130 రూపాయలు తోపాటు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ గౌతమి తెలిపారు.


శ్రీ ఆంజనేయ స్వామికి తమలపాకుతో అలంకరణ

## వలసలో శ్రీ మారెమ్మ దేవి ఉత్సవాలు ప్రారంభం

**అమరాపురం (తెలుగోడు), మార్చి 28 :**
మండల పరిధిలో వలస గ్రామంలో వెలిసిన శ్రీ మారమ్మ దేవి ఉత్సవాలు అంగరంగ వైభవంగా శనివారం ప్రారంభమయ్యాయి. స్థానికంగా వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో వివిధ రకాల అభిషేకాలు, కుంకుమార్చన, పూజలు నిర్వహించారు వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ ఆంజనేయ స్వామిని, తమలపాకు, పూలతో అలంకరణ చేశారు. శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తిని ఎద్దుల బండి లో కూర్చోబెట్టి వివిధ రకాల పూజలు నిర్వహించి పూలతో అలంకరణ చేసి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఎద్దుల బండిని పురవీధులకుండా మేళ తాళాలతో ఊరేగింపుగా వెళ్లారు. వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


శ్రీ ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

# ఫ్యాక్షన్ గ్రామాలపై కఠిన నిఘా

**ఎన్నికల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి.. ధర్మవరం రూరల్ సర్కిల్ వార్షిక తనిఖీ.. కేసుల పురోగతిపై సమీక్ష.. పోలీసులకు కీలక ఆదేశాలు.. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..**

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 28 :**
స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. శనివారం మండల కేంద్రం బత్తలపల్లిలోని ధర్మవరం రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని ఆయన వార్షిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు.రూరల్ సర్కిల్ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తుల పురోగతి తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు. రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ, అనంతరం పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. చోరీలు మరియు ఇతర కేసుల్లో ప్రాపర్టీ రికవరీపై దృష్టి పెట్టాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రతాభావం కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.సైబర్ నేరాలు, మహిళల చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రతపై అవగాహన


బత్తలపల్లిలోని ధర్మవరం రూరల్ సర్కిల్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పెంచాలని ఆదేశించారు.రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి, రాత్రి గస్తీలు పెంచాలని సూచించారు. నైట్ విజన్ డ్రోన్ వినియోగంతో పర్యవేక్షణ బలోపేతం చేయాలని తెలిపారు. ప్రతి రోజూ వాహన తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టాలని ఆదేశించారు. గ్యాంబ్లింగ్, మట్కా, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పోలీసు సిబ్బంది సంక్షేమంపై కూడా ఎస్పీ దృష్టి సారించి, వారి సమస్యలను ఆరా తీశారు. సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, సీసీ చిరంజీవి, బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వనభోజనాలతో గ్రామాల్లో సందడి

**శ్రీరామనవమి అనంతరం ఆనవాయితీగా సామూహిక విహారం..**

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 28 :**
మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వనభోజనాలతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. శ్రీరామనవమి పండుగ అనంతరం మరుసటి రోజు వనభోజనాలకు వెళ్లడం ఆనవాయితీగా కొనసాగుతుండగా, ఈసారి కూడా గ్రామస్తులు అదే సంప్రదాయాన్ని పాటించారు.గుమ్మల్లకుంట, అప్పరాచెరువు, వేల్పుమడుగు, లింగారెడ్డిపల్లి, సంజీవపురం, ఎం. చెర్లోపల్లి, ఆనంతసాగరం గ్రామాలకు చెందిన ప్రజలు, చిన్నా,పెద్దా తారతమ్యం లేకుండా ఇళ్లకు తాళాలు వేసి సమూహంగా వ్యవసాయ బావుల వద్దకు తరలివెళ్లారు. చెట్ల నీడలో రోజంతా గడుపుతూ ఆధ్యాత్మిక,


గంటాపురంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలతో పాటు, వశికేరప్ప స్వామిలతో వనభోజనాలకు తీసువెళ్లిన గ్రామస్తులు

వినోద కార్యక్రమాలతో సందడి చేశారు.బావుల వద్ద ప్రత్యేక పూజలు


లింగారెడ్డిపల్లి గ్రామంలో వనభోజనాలకు తరలివెళ్తున్న గ్రామస్తులు

నిర్వహించి, గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. అక్కడే వంటలు చేసుకుని అందరూ కలిసి విందు ఆరగించారు. బంధువులు, స్నేహితులతో కలసి ఆటలు ఆడుతూ, ఊయలలు ఊగుతూ కేరింతలు కొట్టారు. టెంకాయలు, చీనీకాయలు విసురుతూ పందాలు ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సాయంత్రం గ్రామానికి తిరిగి చేరుకుని తోరణం కిందుగా ఇళ్లలోకి ప్రవేశించారు. గ్రామ దేవతలకు నారికేళాలు సమర్పించడం ద్వారా శుభం కలుగుతుందని గ్రామస్తులు విశ్వసిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రపై విద్యార్థులకు అవగాహన ర్యాలీ

**అగళి (తెలుగోడు), మార్చి 28 :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్చి నెల థీమ్" మూలమూల విభజన, వ్యర్థరహిత జీవనశైలిపై శనివారం అగళి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం


ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు మండల అధికారులు

నిర్వహించారు అనంతరం బస్టాండ్ ఆవరణలో విద్యార్థులను మానవహారం ఏర్పాటుచేసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, తహసీల్దారు టి.సుబ్బారావు, పరిపాలనాధికారి రాజేంద్ర ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో పద్మ, డిప్యూటీ ఎంపీడీవో రెడ్డి ప్రకాష్, మండల రీసోర్స్ కోఆర్డినేటర్ వెంకటేష్ బాబు సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సాంకేతిక విద్యకు తోడ్పాటు

**దొన్నికోట హైస్కూల్‌కు విలువైన కంప్యూటర్లు, ట్యాబులు అందజేత.. హుండాయ్ మొబీస్ సంస్థ దాతృత్వం..**

**నల్లమాడ (తెలుగోడు), మార్చి 28 :**
మండల పరిధిలోని దొన్నికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు హుండాయ్ మొబీస్ ఇండియా మాడ్యూల్ కంపెనీ విశేష సహకారం అందించింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో ముందుకు రావాలనే లక్ష్యంతో 20 కంప్యూటర్లు, 20 ట్యాబులు, 20 కుర్చీలు, ఆరు ఫ్యాన్లు, ఆరు ట్యూబ్ లైట్లు వంటి పరికరాలను పాఠశాలకు అందజేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత మాట్లాడుతూ హుండాయ్ మొబీస్ సంస్థ చేసిన ఈ సహాయం గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు గొప్ప పునాది వేస్తుందని తెలిపారు. ముఖ్యంగా కంప్యూటర్లు, ట్యాబులు వంటి ఆధునిక పరికరాలు అందించడం ద్వారా విద్యార్థుల్లో డిజిటల్ పరిజ్ఞానం పెంపొందడంతో పాటు, వారి అభ్యాస విధానం మరింత మెరుగుపడుతుందని చెప్పారు.


పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం



కంపెనీ ప్రతినిధులతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత

కంపెనీ ప్రతినిధులు యంగ్ యుయాంగ్ డుక్, మిన్ హో హూ, ఇతర అధికారులు శ్రీనివాస్, సింధూజ గ్రామీణ ప్రాంతాల్లో కూడా నగర స్థాయి సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు సాంకేతిక రంగంలో నైపుణ్యాలు సాధించి భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందాలనే లక్ష్యంతో ఈ పరికరాలను అందించినట్లు వివరించారు. ప్రత్యేకంగా కంప్యూటర్ విద్యపై అవగాహన పెంచేందుకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడనున్నాయి. ఇకపై విద్యార్థులు ప్రాక్టికల్‌గా కంప్యూటర్ వినియోగం నేర్చుకుని డిజిటల్ ప్రపంచంలో తమ ప్రతిభను ప్రదర్శించగలరని పాఠశాలలోని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఇలాంటి సంస్థలు ముందుకు వచ్చి గ్రామీణ పాఠశాలలను దత్తత తీసుకుంటే విద్యా రంగంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తల్లిదండ్రులు అభినందించారు. తమ పిల్లలకు చిన్న వయసులోనే కంప్యూటర్ పరిజ్ఞానం అందుబాటులోకి రావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. మొత్తానికి, హుండాయ్ మొబీస్ సంస్థ చేసిన ఈ సేవ గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగునిచ్చే ఒక మంచి ప్రారంభంగా నిలిచింది.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి

## నేడు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రతి గ్రామంలో పండుగలా జరుపుకుందాం.. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి..**

**అగళి (తెలుగోడు), మార్చి 28 :**
తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి తెలిపారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడంపై శనివారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బాలాజీ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించే పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండుగలా ప్రతి పల్లెలోను నిర్వహించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో టిడిపి జెండా ఎగురవేయాలన్నారు. మడకశిర పట్టణంలోని ఎన్ టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తామని, అనంతరం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంప్ కార్యాలయంలో జరుగు సమావేశానికి అందరూ హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలలహక్కుల బోర్డ్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర తెలుగుదేశం పార్టీ రూరల్ పట్టణ కన్వీనర్ నాగరాజ్, మాజీ కౌన్సిలర్లు, ప్రస్తుత కౌన్సిలర్లు, వార్డ్ అధ్యక్షులు సభ్యులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

**జెడ్పీటిసి ఉమేష్.. మండల కన్వీనర్ తిప్పేస్వామి.. సింగిల్ విండో అధ్యక్షులు కుమార స్వామి.. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచప్ప యాదవ్.. క్లస్టర్ కో కన్వీనర్ కమ్మరి శివన్న..**







**అగళి (తెలుగోడు), మార్చి 28 :**
తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకొందాం అని జడ్పిటిసి ఉమేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచప్ప యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మండల పార్టీ అధ్యక్షులు తిప్పేస్వామి, క్లస్టర్ కో కన్వీనర్ కమ్మరి శివన్న, తదితర నాయకులు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు యమ్.యస్.రాజు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశానుసారం ఆదివారం మండలంలోని అన్ని పంచాయతీలోని ప్రతి గ్రామాన ఆ గ్రామాలకు సంబంధించిన క్లస్టర్ ఇంచార్జ్ లు,యూనిట్ ఇంచార్జ్ లు,బూత్ కమిటీ,గ్రామ కమిటీ అధ్యక్షుడు.సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆద్వర్యం లో ఉదయం 8 గంటలకు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి 9 గంటలకు అగళి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పార్టీ జెండా ఆవిష్కరించి 10 గంటలకు మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతి ఒక్కరూ పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం

**భారీగా తరలివచ్చిన భక్తులు..**



**అమరాపురం (తెలుగోడు), మార్చి 28 :**
అమరాపురంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి ప్రధాన అర్చకులు శ్రీనిధి బట్టర్ నిర్వహించారు. సీతారాముల ఉత్సవమూర్తి కి వివిధ రకాల పూజలు నిర్వహించి సీతారాముల కళ్యాణోత్సవం శాస్త్ర రూపంగా జరిపించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆర్య వైశ్యులు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో కళ్యాణోత్సవంలో పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులకు అర్చకులు శ్రీనిధి బట్టర్ ప్రసాదం అందజేశారు.




సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు శ్రీనిధి బట్టర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు. పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

**మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి.. సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి .. మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న .. ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రామక్రిష్ణ .. మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్ .**



**రొళ్ల (తెలుగోడు), మార్చి 28 :**
తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకొందామని మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న, ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రామక్రిష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు యమ్.యస్.రాజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశానుసారం ఆదివారం 10 పంచాయతీలోని ప్రతి గ్రామంలో అయా గ్రామాలకు సంబంధించిన క్లస్టర్ ఇంచార్జ్ లు , యూనిట్ ఇంచార్జ్ లు ,బూత్ కమిటీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు . సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యం లో ఉదయం 8 గంటలకు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి 9 గంటలకు రొళ్ల మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పార్టీ జెండా ఆవిష్కరించి 10 గంటలకు మడకశిర నియోజకవర్గంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయానికి ప్రతి ఒక్కరూ చేరుకోవాలన్నారు.



శ్రీ గిడ్డాంజనేయ స్వామి హుండీ కానుకలు లెక్కిస్తున్న దృశ్యం

# శ్రీ గిడ్డాంజనేయ స్వామి హుండీ ఆదాయం రూ. 3,36,828

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 28 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని తారాపురం గ్రామంలో వెలసిన శ్రీ గిడ్డాంజనేయ స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమం ఈవో సాయి రామ్, పర్యవేక్షణాధికారి రాంప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. 2025, డిసెంబర్ 8 నుంచి 2026 మార్చి 27 వరకు మూడు నెలల 20 రోజుల స్వామివారి హుండీని లెక్కించారు. స్వామివారి హుండీ ఆదాయం రూ. 3,36,828 వచ్చింది. ఇందులో ఆలయ అర్చకులు నాగరాజు స్వామి, హనుమేష్ స్వామి, బసవరాజు స్వామి, భ్రమరాంబిక సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షు ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్

# స్వచ్ఛ రథం ప్రారంభం

*ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం..*
*టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్..*

**ఎమ్మిగనూరు (తెలుగోడు), మార్చి 28 :**
ఎమ్మిగనూరు మండలంలో స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ "స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథాలను టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు స్వచ్ఛతను పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దూరంగా ఉంటాయని, అందుకే ప్రభుత్వం స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సంకల్పంతో ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీటీపీసీ అధికారులు, ఎంపీడీవో, ఏపీఎం, టిడిపి మండల అధ్యక్షుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



స్వచ్ఛరథాన్ని ప్రారంభించిన జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్

# రాజధానిగా అమరావతి తెలుగు జాతి ఆత్మగౌరవం

*మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు..*

**అమరావతి, మార్చి 28:**
అమరావతిని రాజధానిగా స్థాపించడం తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శనివారం ఏపీ అసెంబ్లీలో అమరావతి చట్టబద్ధ తీర్మానం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నో మార్పులు జరిగినప్పటికీ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా స్థిరమైన రాజధాని నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. విభజన అనంతరం ఏర్పడిన సవాళ్లను ఎదుర్కొంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాల్లో అమరావతి కీలకమని, ఇది అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు కల్పించే కేంద్రంగా మారుతుందని తెలిపారు. గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళాన్ని తట్టుకుని, ప్రజల ఆకాంక్షలను నిలబెట్టే దిశగా ముందుకు సాగుతున్నామని, అమరావతి ద్వారా రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నామని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు లాంటి నాయకుడు రాష్ట్రానికి నాయకత్వం వహించడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న పెద్దకడబూరు ఎస్ఐ ఈ. మారుతి

# తాళం వేసిన ఇంట్లో చోరీ

*రూ. 1.97 లక్షల నగలు అపహరణ*
*ఎస్ఐ ఈ. మారుతి..*

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 28 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో తాళం వేసిన ఇంట్లో దొంగతనం చేసిన ఘటన చోటుచేసుకుంది. కూలీగా పని చేసే మోకాసీ వీరేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి విలువైన బంగారం, వెండి నగలను అపహరించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం దొంగలు సుమారు రూ.1,97,500 విలువైన నగలను ఎత్తుకెళ్లారు. వీటిలో 12 గ్రాముల బంగారు నెక్లెస్, 10 గ్రాముల బంగారు టిక్కా, 5 గ్రాముల బంగారు కమ్మలు, అలాగే 20 తులాల వెండి కడియాలు, 12 తులాల వెండి గొలుసులు, 15 తులాల వెండి కాళ్ల పట్టీలు ఉన్నాయి. ఇంటి సభ్యులు బయటకు వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత తాళం పగిలి ఉండటాన్ని గమనించిన వీరేష్ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై మారుతి పరిశీలించి ఆధారాలను సేకరించారు. దొంగలను గుర్తించేందుకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# భక్తిభావంతో శ్రీ సీతారాముల రథోత్సవం

## విశేష పూజలు అందుకున్న శ్రీ సీతారామ లక్ష్మణులు..

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 28 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్. మురవణి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మురళీ మోహనాచార్యుల ఆధ్వర్యంలో శనివారం శ్రీ సీతారాముల రథోత్సవం అశేష భక్తవాహిణి నడుమ భక్తి పారవశ్యంతో కన్నుల పండుగగా జరిగింది. రథోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు మురళీ మోహనాచార్యులు శ్రీ సీతారామ లక్ష్మణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారాముల రథాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. సాయంత్రం స్వాములవారి రథం వద్ద వేద పండితులు మురళీ మోహనాచార్యులు, ఇతర అర్చకులు శ్రీ సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తులను ఉంచి హోమం కాల్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు నాగప్ప ఇంటి నుంచి కలసం పూజారి ఓంకార్ ఇంటి నుంచి పూర్ణకుంభంతో ఊరేగింపుగా స్వాములవారి రథం వద్దకు తెచ్చి విశేష పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను రథంపై ప్రతిష్టించి అశేష భక్తవాహిణి నడుమ రథోత్సవం రమణీయంగా సాగింది. రథోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని యువతీ యువకులు, చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు, కొలాటం ద్వారా అలరించారు. రథోత్సవానికి ముందు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భజనలు, కీర్తనలు చేస్తూ స్వామివారిని భక్తిశ్రద్ధలతో స్మరించారు. రథయాత్ర సాగుతున్నంతసేపు భక్తులు కొబ్బరికాయలు కొట్టి, పూలు చల్లి స్వామివారికి మంగళహారతులు సమర్పిస్తూ దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. రథోత్సవాన్ని తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు సమన్వయంతో కృషి చేశారు. శ్రీ సీతారాముల రథోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ భక్తులకు అపూర్వ అనుభూతిని కలిగించింది. రథోత్సవాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మారుతి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జానకమ్మ, ఎంపీటీసీ బేబి, మాజీ సర్పంచులు పరమేష్, జయన్న, టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ సొంటెన్న, సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, టీడీపీ బూత్ ఇన్ చార్జ్ దుమ్మల శివ, టీడీపీ నాయకులు జనార్దన్, రామలింగ, నరసయ్య, ఉరుకుంద, వీరేష్, వైసీపీ నాయకులు దేవదానం, ముక్కన్న, ప్రభాకర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



శ్రీ సీతారాముల రథోత్సవం జరుగుతున్న దృశ్యం



స్వాములవారి కలసం, పూర్ణకుంభంతో ఊరేగింపుగా తీసుకెళుతున్న దృశ్యం



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ పూజారి.



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

# కబడ్డీ టోర్నమెంట్ విజేత హెచ్ మురవణి జట్టు

## రన్నరప్‌గా నిలిచిన పెద్దకడబూరు జట్టు..

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 28 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్. మురవణి గ్రామంలో శ్రీ సీతారాముల రథోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ చెన్న కేశవ సహకారంతో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. కబడ్డీ పోటీలలో మొత్తం 14 జట్లు పాల్గొన్నాయి. ఇందులో కబడ్డీ టోర్నమెంట్ విజేతగా హెచ్ మురవణి జట్టు నిలువగా రన్నరప్ గా పెద్దకడబూరు జట్టు నిలిచింది. మూడవ స్థానంలో దొడ్డిమేకల జట్టు నిలిచింది. విజేతలుగా నిలిచిన జట్లకు టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ సొంటెన్న, టీడీపీ నాయకులు నరసయ్య, కపటి కృష్ణ, ట్యాప్ వీరేష్, జింకల దస్తగిరి, ట్యాప్ ఉరుకుంద వరుసగా రూ. 5016, 3016, 1016 ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు వ్యక్తుల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని స్పష్టం చేశారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



విజేతగా నిలిచిన హెచ్ మురవణి జట్టుకు రూ. 5016 నగదు అందజేస్తున్న దృశ్యం



రన్నరప్‌గా నిలిచిన పెద్దకడబూరు జట్టుకు రూ. 3016 నగదు అందజేస్తున్న దృశ్యం
మూడవ స్థానంలో నిలిచిన దొడ్డిమేకల జట్టుకు ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్న దృశ్యం

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూలం

*మంత్రి కొలుసు పార్థసారథి..*

**విజయవాడ, మార్చి 28:**
నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన ఐజేయూ 11వ ప్లీనరీ సమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అమరావతిని రాష్ట్ర ఏకైక రాజధాని, గ్రోత్ ఇంజిన్‌గా నిలుపుతామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏ ఇతర ప్రభుత్వాలు రాజధానిని మార్చకుండా ఉండేలా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ల్యాండ్ పూలింగ్' ద్వారా వేల ఎకరాలను సేకరించి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు పునాది వేశారని కొనియాడారు. గతంలో ఐటీకి ప్రాధాన్యతనిచ్చినట్లే, ఇప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం టెక్నాలజీలో అగ్రగామిగా నిలిపేందుకు క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు. తమ ప్రభుత్వం మొదటి నుండి జర్నలిస్టులకు, పత్రికా స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇస్తుందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని పేర్కొన్నారు. జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, స్వార్థపూరిత, పక్షపాత జర్నలిజాన్ని వీడాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఫేక్ న్యూస్ మరియు పెయిడ్ ఆర్టికల్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారథి కోరారు.

## వీవర్స్ సొసైటీల చేనేత వస్త్ర విక్రయ కేంద్రాలను

# ఆప్కోలో విలీనం చేయొద్దు

## కలెక్టర్, జెసికి వినతిపత్రాలు..
## మాజీ ఎంపి బుట్టా రేణుక..

**ఎమ్మిగనూరు (తెలుగోడు), మార్చి 28 :**
ఎమ్మిగనూరు ప్రాంతానికి చెందిన వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీల చేనేత వస్త్ర విక్రయ కేంద్రాలను ఆంధ్రప్రదేశ్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలో విలీనం చేయాలనే ప్రతిపాదనను తక్షణమే పునఃపరిశీలించి నిలిపివేయాలని కోరుతూ, కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, సంయుక్త కలెక్టర్ నూరుల్‌ని శనివారం కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ ఎమ్మిగనూరు వీవర్స్ సొసైటీల చేనేత వస్త్ర విక్రయ కేంద్రాలను ఆప్కోలో విలీనం చేయడం అనేది చేనేతల అస్తిత్వం, స్వావలంబన, ఆర్థిక స్థిరత్వంపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని స్పష్టం చేశారు. స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ మాచాని సోమప్ప దూరదృష్టితో ఏర్పాటు చేసిన వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలు చేనేతలకు స్వయం ఆధారిత వ్యవస్థను అందించాయని, వేలాది కుటుంబాలకు స్థిరమైన ఉపాధి కల్పించాయని పేర్కొన్నారు. అలాంటి వ్యవస్థను బలోపేతం చేయాల్సిందే గానీ విలీనం ద్వారా బలహీనపరచకూడదని తెలిపారు.ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆప్కోలో లాభదాయకంగా కొనసాగుతున్న సొసైటీలను విలీనం చేయడం వల్ల చేనేత కుటుంబాలకు నష్టం కలుగుతుందని, ఇది సమర్థవంతమైన నిర్ణయం కాదని పేర్కొన్నారు. ఆప్కో ప్రధానంగా మార్కెటింగ్ వ్యవస్థగా పనిచేస్తుందని, సొసైటీల నుండి చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి మార్కెటింగ్ చేయడం ద్వారా సహాయం చేయవచ్చని, అలాంటప్పుడు విలీనం అవసరం లేదని వివరించారు. ఎమ్మిగనూరు చేనేత ఉత్పత్తులు దేశ విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన నేపథ్యంలో, ఈ వ్యవస్థను కాపాడటం అత్యవసరమని అన్నారు.

విలీన ప్రక్రియ అమలులోకి వస్తే స్థానిక స్వయం నియంత్రణ తగ్గిపోవడం, నిర్ణయాలు కేంద్రీకృతమవడం వల్ల వీవర్స్‌కు అవసరమైన తక్షణ సహాయం ఆలస్యం అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా, స్థానికంగా అభివృద్ధి చెందిన ప్రత్యేక నైపుణ్యాలు, సంప్రదాయాలు దెబ్బతినే ప్రమాదం ఉందని, సొసైటీల ఆస్తులు, నిధులు, మౌలిక వసతులు ఆప్కో పరిధిలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడితే చేనేతల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని తెలిపారు.

ఎమ్మిగనూరు వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలను స్వతంత్రంగా కొనసాగించడం ద్వారానే చేనేతల ఆర్థిక స్థిరత్వం, స్వాభిమానం, జీవనోపాధి కాపాడబడుతుందని స్పష్టం చేశారు.

ప్రభుత్వం చేనేతల అభివృద్ధి కోసం నేరుగా ఆర్థిక సహాయం, ముడిసరుకు సబ్సిడీలు, మార్కెటింగ్ మద్దతు, డిజైన్ అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలలో చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా పరిపాలనను గౌరవపూర్వకంగా సంప్రదిస్తూ, సహకార సంఘాల చేనేత వస్త్ర విక్రయ కేంద్రాలను విలీనం చేసే నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని, చేనేత సంఘ సభ్యులు, స్థానిక భాగస్వాములతో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరపాలని, ప్రస్తుత సహకార వ్యవస్థను రద్దు చేయకుండా దానిని బలోపేతం చేసే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని అన్నారు.

చేనేతల సమస్యలను పరిగణలోకి తీసుకుని, ఎమ్మిగనూరు హ్యాండ్లూమ్ సంప్రదాయాన్ని సంరక్షించే విధంగా జిల్లా అధికారులు సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు చేనేతల అస్తిత్వాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆప్కోలో విలీనం ప్రతిపాదనను నిలిపివేయాలని బుట్టా రేణుక విజ్ఞప్తి చేశారు.



కలెక్టర్ డా. ఎ. సిరికి వినతిపత్రం అందిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక, బుట్టా నీలకంఠ, నాయకులు



సంయుక్త కలెక్టర్ నూరుల్‌కి వినతిపత్రం అందిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక, బుట్టా నీలకంఠ



# 1న యాడికి మండల సాధారణ సర్వ సభ్య సమావేశం

**ఎంపిడిఓ వీర రాజు..**

**యాడికి (తెలుగోడు), మార్చి 28 :**
యాడికి కేంద్రంలోని ఎంపిడిఓ సమావేశ భవనంలో ఏప్రిల్ 1న సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వ హిస్తున్నట్లు ఎంపిడిఓ వీర రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ వీర రాజు మాట్లాడుతూ సాదారణ సర్వ సభ్య సమావేశము ఏప్రిల్1 బుధవారం ఉదయం 11 గంటలకు జరుగునని. సాధారణ సర్వ సభ్య సమావేశం కు ఎంపిపి బొంబాయి ఉమాదేవి హాజరు అవుతారని తెలిపారు. మూడు నెలలు చేసిన అభివృద్ధి పనులు చేయబోయే అభివృద్ధి పనులపై సర్వసభ్య సమావేశం నందు త్రాగునీరు, పారిశుద్ధ్యం, పశు పోషణ, వ్యవసాయం, గ్రామీణ ఉపాది హామీ పథకం, విద్య, రెవిన్యు స్త్రీ మరియు శిశుసంక్షేమం, సాంఘీక సంక్షేమం (వసతి గృహం), వెలుగు, వైద్యం. ఆరోగ్యం, విద్యుత్, రవాణా (ఎ.పి.స్ఆర్టి సి), హార్టికల్చర్, వాటర్ షెడ్ పనులు, గృహ నిర్మాణము, అడవులు, తదితర అంశాలపై చర్చించడం జరుగునని తెలిపారు. ఈ సమావేశం కు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తప్పక హాజరు కావాలని కోరారు. సర్పంచులకు పదవి కాలం ముగియడంతో వారికి చివరి సమావేశం ఇది. అయితే ఇప్పటివరకు ఐదు సంవత్సరాల లో 20 సర్వసభ సమావేశాలు నిర్వహించారు.

# 'ఆర్డీటీ'పై మాట నిలబెట్టున్నాం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత..**

**అమరావతి (తెలుగోడు), మార్చి 28 :**
అనంతపురంలోని రూరల్ డవలప్ మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) సంస్థకు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ)ను పునరుద్ధరిస్తూ మాట నిలబెట్టుకున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆర్డీటీ విదేశీ నిధుల రెన్యూవల్ కు సహకరించిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. అసెంబ్లీ ఆవరణలో ఉన్న మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, పరిటాల సునీత, పల్లె సింధూర రెడ్డి, బంగారు శ్రావణితో కలిసి ఆమె మాట్లాడారు. 60 ఏళ్ల నుంచి ఆ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆపద్బాంధవిలా నిలుస్తూ, సామాజిక సేవలు అందిస్తోందన్నారు. స్పెయిన్ నుంచి వచ్చిన విన్సెంట్ ఫెర్రర్, ఆన్ ఫెర్రర్ దంపతులు అనంతపురంలోని వెనుకబడిన ప్రాంతాలను చూసి చలించిపోయారన్నారు. ఆర్డీటీ సంస్థను స్థాపించి పేదలకు విద్య, వైద్య సేవలు అందించారన్నారు. ఇళ్లు లేని వేలాది మందికి గృహ సదుపాయం కల్పించారని, మరికొందరు పేదలకు వ్యవసాయం కోసం భూములిచ్చారని, ఆధునిక పనిముట్లు అందిస్తూ రైతులకు తోడుగా నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా, క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందజేశారని, ఎందరో అనంతపురం క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన సందర్భాలున్నాయన్నారు. ఆర్డీటీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుతో ఎందరో పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. అత్యవసర చికిత్స కోసం బెంగళూరుకో, హైదరాబాద్‌కో వెళ్లాల్సిన అవసరం తప్పిందన్నారు. ముఖ్యంగా గర్భిణులకు ఈ ఆసుపత్రి ఓ వరమన్నారు. వేలాది మంది పేద బిడ్డలను చదివించి ఆ సంస్థ ప్రయోజకులను చేసిందని మంత్రి కొనియాడారు.
ఆర్డీటీ నిధుల సమీకరణలో సాంకేతిక అంశాల కారణంగా విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ) నిలిచిపోయిందని మంత్రి సవిత తెలిపారు. ఇదే విషయమై తనతో పాటు టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు.. సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించి, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారన్నారు.



యాడికితో దుకాణాలు మూసివేసిన దృశ్యం

# తూనికలు కొలత శాఖ అధికారి రాకతో షాపులు బంద్

**యాడికి (తెలుగోడు), మార్చి 28 :**
యాడికి మండల కేంద్రంలో శనివారం గుంతకల్ డివిజన్ తూనికలు కొలతల శాఖ అధికారి శంకర్ పర్యటన సమాచారం తెలుసుకున్న వివిధ షాప్ యజమానులు షాపులు మూసేవేశారు. వైశ్య వీధి మెయిన్ బజార్లో షాపులన్నింటికి తాళాలు వేశారు అయితే అన్నీ సక్రమంగా ఉంటే షాప్ యజమానులు తాళాలు ఎందుకు వేశారని ప్రజలు అనుకుంటున్నారు . ఇప్పటికైనా షాప్ యజమానులు తునిఖీలు కొలతలు సక్రమముగా ప్రజలకు అందిస్తే ఈ సమస్య రాదని ప్రజలు కోరుకుంటున్నారు.



యాడికితో దుకాణాలు మూసివేసిన దృశ్యం

## కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే

# హెచ్.ఎల్.సి ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలి

**హెచ్‌ఎల్‌సి పునర్నిర్మాణానికి రూ. 453 కోట్లు విడుదల చేయాలి .. హెచ్ ఎల్ సి చివరి ఆయకట్టు రైతులకు భూములకు నీరు ఇవ్వాలి.. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ ..**

**కనేకల్ (తెలుగోడు), మార్చి 28 :**
హెచ్ ఎల్ సి ఆధునీకరణ పనులను వెంటనే చేపట్టి రైతులకు న్యాయం చేయాలని కనేకల్ సిపిఐ మండల సమితి , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ డిమాండ్ చేశారు. శనివారం బొమ్మనహాళ్ మండలం 105 కిలోమీటర్ల సూజ గేటు వద్ద శిథిలావస్థకు చేరిన డిస్ట్రిబ్యూటర్ కాలువలను , కనేకల్ చెరువు మాల్యం నుండి నింబగల్లు వరకు క్షేత్రస్థాయిలో సిపిఐ అనంతపురం జిల్లా బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన హెచ్ ఎల్ సి కెనాల్ ను బొమ్మనహాళ్ మండలం 105 కిలోమీటర్ డిస్ట్రిబ్యూటర్ కాలువ వద్ద నుండి కణేకల్ చెరువు డిస్ట్రిబ్యూటర్ కాలువల వరకు అధ్వాన్నస్థితికి చేరుకుందన్నారు. హెచ్.ఎల్.సి ఆదోనికరణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు.
హెచ్ ఎల్ సి కెనాల్ ను శిథిలావస్థకు చేరిన డిస్ట్రిబ్యూటరీ కాలువలను ఆధునికరణ పనులు చేపట్టడం ద్వారా కాలువ పునర్ వైభవం అందుకుంటున్న అన్నారు. తుంగభద్ర జలాశయం నుండి అనంతపురం జిల్లాకు 32.5 టి.యం.సిలు నీరు రావాల్సి వుంది. సుమారు 2 లక్షల ఎకరాలకు ఆయకట్టుకు నీరు ఇవ్వవలసివుంది. హై లెవల్ మెయిన్ కెనాల్ (సూజ) శిథిలావస్థకు చేరిందన్నారు. కాలువ ప్రక్కర్లు, డిస్ట్రిబ్యూటరీస్,గేట్లు, పిల్లకాలువలు పూర్తిగా దెబ్బతిని, తుమ్మితే ఉడిపోయే ముక్కు మాదిరిగా తయారైనాయి. అందువల్ల కర్ణాటక నుండి అనంతపురము జిల్లా సరిహద్దు వరకు 4 వేల క్యూసెక్కులు నీరు ప్రవహిస్తావుంటే, 105 కిలోమీటర్ జిల్లా నుండి కాలువలో రెండు వేల క్యూసెక్కులు వదిలితే కాలువకు గండ్లుపడి నీరు వృథా అవుతున్నది. రంధ్రాలలోకి నీరు పోతుంటే ప్రభుత్వలు పట్టించుకోక పోవడం దుర్మార్గం త్వరితగతిన హెచ్ ఎల్ సి కెనాల్ ప్రారంభించక పోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు.
సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి మాట్లాడుతూ హెచ్ ఎల్ సి కెనాల్ ఆధునికరణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ప్రతిచోట కాలవలు గండ్లు పడి మట్టి తీయకపోవడం కెనాల్ విరగబడిన చోట యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టకపోవడం వల్ల మీరు సక్రమంగా రైతులకు పంట పొలాలకు అందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పరిస్థితివల్ల జిల్లాకు 24 టి.యం.సిలు కూడా రావడం లేదదన్నారు. వస్తున్న నీటిలో తాగునీటి అవసరాలకే 11 డి.యం.సె తుంగభద్ర నీరు ఇవ్వాల్సి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితులలో జిల్లాలో 70 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు పంట పొలాలకు ఇస్తున్నారు. ఈ సాగునీరు కూడా పంటలకు అదను తప్పి ఇస్తున్నారు. చివరి ఆయకట్టు పొలాలకు తుంగభద్ర నీరు చేరకపోవడంతో చివరి ఆయకట్టు రైతులు పొలాలను బీడుగా ఉంచుకున్నారన్నారు.
ఈ దుస్థితి వల్ల తాడిపత్రి ఆయకట్టు 31వేల ఎకరాలకు, అలూరు బ్రాంచి కెనాల్ ద్వారా 14వేల ఎకరాలకు గుంతకల్ సబ్ బ్రాంచ్ కెనాల్ నుండి 16 వేల ఎకరాలకు తుంగభద్ర నీరు ఇవ్వడం లేదు. అతుకుల బొంత మాదిరి కృష్ణా బేసిన్ లోని నీరు అడపాదడపా ఇస్తున్నారున్నారు. రాయదుర్గం తాలూకాలో ఉంతకల్లు లో రిజర్వాయర్ లు నిర్మించి, హైలెవల్ కెనాల్ ద్వారా 5 టి.యం.సిల నీరు నిల్వ చేయాలని గతంలో తెలుగుదేశం ప్రభుత్వము నిర్ణయించినది. దీని సర్వేకు గాను 3 కోట్ల 70 లక్షలు కావాలి. ఇంతవరకు నిధులు ఇవ్వలేదు. సర్వే సైతం జరగలేదు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని త్వరితగతిన హెచ్ ఎల్ సి కెనాల్ ఆధునీకరణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏప్రిల్ 23న జిల్లావ్యాప్తంగా రైతులను కూడగట్టుకుని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు.
సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి. అనంతపురం జిల్లా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే అత్యంత ప్రాధాన్యమైనటువంటి హెచ్.ఎల్.సి కెనాల్ వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. అందువల్ల కొన్నిచోట్ల శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిలు, డిస్ట్రిబ్యూటర్, కాలువలు విరిగి పడుతున్న సందర్భాలు ఉన్నాయి. వాటిని ఆధునికరణ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలం చెందింది. త్వరితగతిన ఆధునికరణ పనులు చేపట్టాలని రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని తెలియజేశారు. హైలెవల్ మెయిన్ కెనాల్ ఆధునీకరణ చేయుటకు 453 కోట్లతో 6 ప్యాకేజీలు టెండర్లు కూడా పిలిచినారు. ప్రభుత్వం నిధులు ఇవ్వనందువల్ల గుత్తేదారులు పనులు చేయలేదన్నారు. 105 కిలోమీటరు ల నుండి 189 కిలోమీటర్ల వరకు ఈ హెచ్ ఎల్ సి ని ఆధునీకరణ చేయాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఇద్దరు పాదయాత్రలు కూడా చేశారు. కానీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా తుంగభద్ర హెచ్ ఎల్ సి కెనాల్ ఆధునీకరణను పనులు విస్మరించాలన్నారు. ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు అన్ని మండలాలల్లో రైతు సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ 23 వతేది ఉదయం 10 గంటలకు అనంతపురం కలెక్టర్ ఆఫీసు ముందు వేలాది మంది రైతులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. అన్ని ప్రాంతల రైతు సోదరులు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాయదుర్గం తాలూక కార్యదర్శి నాగార్జున,సహాయ కార్యదర్శి గౌస్, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సర్మస్, రాయదుర్గం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కావలి కోట్రేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, నాయకులు దుర్గన్న,ఓభన్న, తదితరులు పాల్గొన్నారు,



విలేకరులతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్



హెచ్.ఎల్.సి ఆధునీకరణ పనుల మ్యాపులు పరిశీలిస్తున్న జిల్లా సిపిఐ నాయకులు



శ్రీ చిక్కనేశ్వర వడియాలు చెరువు వద్ద హెచ్ ఎల్ సి కాలువను పరిశీలిస్తున్న సిపిఐ జిల్లా నాయకులు.



శిథిలావ్యవస్థకు చేరిన డిస్ట్రిబ్యూటర్ గోడలను విలేకరులకు చూపుతున్న సిపిఐ నాయకులు

# నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్

**రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ కె వెంకటరమణ హెచ్చరిక..**

**డి హీరేహాళ్ (తెలుగోడు), మార్చి 28 :**
నిబంధనలకు విరుద్ధంగా సామాన్లను తరలించే వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకుంటే వాహనాన్ని సీజ్ చేసి యజమానితోపాటు డ్రైవర్ను అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ కె వెంకటరమణ హెచ్చరించారు. శనివారం రాయదుర్గం రూరల్ పరిధిలోని గుమ్మగట్ట కనేకల్ బొమ్మనహల్ డి హిరేహాళ్ మండలాలలో వాహనాల తనిఖీలను చేపట్టారు. ఇటీవల కాలం నుండి రోడ్డు ప్రమాదాలు ఎక్కువ కావడం ప్రజల ప్రాణాల భద్రత కల్పించడం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా సరుకులు రవాణా చేసే వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకుంటే అటువంటి వాహనాన్ని తక్షణమే సీట్ చేస్తామని రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. సరుకుల రవాణా చేసే వాహనాల్లో ప్రయాణం చేస్తే అత్యంత ప్రమాదకరమని ఇటువంటి చర్యలు రహదారి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఈ సందర్భంగా ప్రజలను ఆయన హెచ్చరించారు. ప్రజల ప్రాణాల భద్రత దృష్ట్యా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. లగేజ్ వాహనాల డ్రైవర్లు మరియు వాహనాల యజమానులు రవాణా నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని రాయదుర్గం రూరల్ సీఐ సూచించారు. రవాణా చట్టం రూల్స్ ను విస్మరించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని రూరల్ సీఐ వెంకటరమణ హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని వాహనాలపై కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇక రోజువారిగా రాయదుర్గం రూరల్ ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్ లు కొనసాగిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇలాంటి ఉపశమనం లేకుండా చర్యలు తీసుకుంటామని రాయదుర్గం రూరల్ సీఐ చెప్పారు. ముఖ్యంగా సరుకు రవాణా చేస్తున్న ఈచర్ టెంపో ఓపెన్ టాప్ బొలెరో వంటి వాహనాలు డ్రైవర్లు ప్రయాణికులను ఎక్కించుకోరాదని రాయదుర్గం రూరల్ సీఐ ఆయన హెచ్చరించారు. అలాగే ఆటోలు కూడా అనుమతికి లోబడే ప్రయాణికులని ఎక్కించుకోవాలని మితిమీరి ప్రయాణికులు ఎక్కించుకుంటే ఆటోలను శాశ్వతంగా సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రైవేటు బస్సులు కూడా అనుమతించిన ప్రయాణికులను మాత్రమే ఎక్కించుకోవాలని మితిమీరి ప్రయాణికులను ఎక్కించుకుంటే అక్కడికక్కడే బస్సులను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు తో పాటు ముఖ్యంగా వాహన బీమా తప్పనిసరిగా చేయించుకుని వాహనాలను రోడ్డుపై తిప్పాలని ఆయన సూచించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు వెహికల్ ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు తిప్పితే సీజ్ చేస్తామని ఆయన పేర్కొన్నారు.



నిబంధనలకు విరుద్ధంగా ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకొని తిరుగుతున్న డ్రైవర్లు



రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ కె వెంకటరమణ



నిబంధనలకు విరుద్ధంగా ఆటోలో ప్రమాద స్థాయిలో ప్రయాణికులను ఎక్కించుకొని తిరుగుతున్న ఆటో డ్రైవర్లు



ఇండేన్ గ్యాస్ గోడౌన్‌లో గ్యాస్ సిలిండర్ తూకం వేస్తున్న తూనికలు కొలతల శాఖ అధికారి శంకర్

# ఇండేన్ గ్యాస్ గోడౌన్ తనిఖీ

**తునికిలు కొలతల శాఖ అధికారి శంకర్.**

**యాడికి (తెలుగోడు), మార్చి 28 :**
యాడికిలోని ఇండేన్ గ్యాస్ గోడౌన్ స్టాక్ పాయింట్ వద్ద గుంతకల్ డివిజన్ తనిఖీలు కొలతల శాఖ అధికారి శంకర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శనివారం యాడికిలోని వేములపాడు రోడ్డులో ఉన్న శ్రీ లక్ష్మి రంగనాథ ఇండియన్ గ్యాస్ గోడంలో గ్యాస్ సిలిండర్ ల ను తూకం వేసి చూడగా 14.200 కిలోలకు గాను (1) 14.200 (2) 14.230, (3) 14.130, (4) 14.270,(5) 14.220 కేజీలు ఉన్నట్లు తేలింది. లీగల్ మెట్రోలజీ చట్ట ప్రకారం తక్కువ తూకం ఉండకూడదని, డెలివరీ వెహికల్స్ లో ప్రతి వినియోగదరునికి ప్రతి సిలిండర్ తూకం వేసి ఇవ్వాలన్నారు. ప్రతి డెలివరీ వెహికల్ లో సిలిండర్ తూకం వేసేందుకు ఎలక్ట్రానిక్ త్రాసు, దాని ధ్రువ పత్రం తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. సిలిండర్ ధర కంటే ఎక్కువ చెల్లించరాదన్నారు. ప్రతి వినియోగదారుడు సిలిండర్‌ను తప్పనిసరిగా తూకం వేసి తీసుకోవాలన్నారు.

# అమరావతికి చట్టబద్ధతతో భావితరాలకు భరోసా

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత..**

**అమరావతి (తెలుగోడు), మార్చి 28 :**
ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయించడం అభినందించ దగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 33 వేల ఎకరాలు సేకరించడం చరిత్రలో మొట్టమొదటిసారన్నారు. ఇది సీఎం చంద్రబాబుకే సాధ్యమని కొనియాడారు. అమరావతికి స్వాగతిస్తున్నానని, ఇక్కడే ఇల్లు కట్టుకున్నానని మభ్యపెట్టి, అధికార గర్వంతో మూడు ముక్కలాట ఆడుతూ ప్రజలను భయభ్రాంతులకు, గందరగోళాలకు గురిచేశారని జగన్ పై మంత్రి సవిత మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధతకు శనివారం నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తీర్మానానికి మద్దతుగా ఆమె మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత అప్పులతో నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రిగా సీఎం చంద్రబాబు ప్రమాణా స్వీకారం చేసిన రోజున లోటు బడ్జెట్ తో పాటు కనీసం కూర్చోడానికి కుర్చీలు కూడా లేవన్నారు. సమర్థవంతమైన నాయకత్వంలో ఏపీ 2014-19 మధ్య కాలంలో అభివృద్ధి పథం వైపు దూసుకెళ్లిందన్నారు. సీమాంధ్ర ప్రజల నూతన రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు ఎంపిక చేసినప్పుడు ప్రపంచం నలుమూలల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయన్నారు. సీఎం చంద్రబాబు పిలుపునకు స్పందిస్తూ...రాజధాని నిర్మాణానికి ఆ ప్రాంత రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు అందజేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ లో భూములు సేకరించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు.

# గ్యాస్ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

## వాణిజ్య అవసరాలకు గ్యాస్ వినియోగిస్తే కఠినచర్యలు.. ఆర్‌డిఓ ఆనంద్ కుమార్ ..

**రొళ్ల (తెలుగోడు), మార్చి 28 :**
గృహ అవసరాలకు ఎలాంటి గ్యాస్ కొరత లేదని మడకశిర డివిజన్ ఆర్డిఓ ఆనంద్ కుమార్ వెల్లడించారు. గ్యాస్ కొరత సృష్టిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్యాస్ కొరత ఏర్పడుతుందని అపోహతో అధికంగా సిలిండర్లను బుక్ చేసుకోవడం ద్వారా సాంకేతికంగా సర్వర్ సమస్య ఏర్పడిందన్నారు.హోటళ్లు, తోపుడు బండ్లు, వాణిజ్య సముదాయాలు అవసరాలకు గ్యాస్ వాడడం చట్ట విరుద్ధమన్నారు. కృత్రిమ గ్యాస్ కొరత సృష్టించి సిలిండర్లను బ్లాక్లో విక్రయిస్తే అలాంటి వ్యక్తులపై నిత్యవసర చట్టం 1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్యాస్ ఏజెన్సీలు గృహ వినియోగదారులకు కాకుండా వాణిజ్య అవసరాలకు సిలిండర్ విక్రయిస్తే అలాంటి వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. డివిజన్లోని ప్రతి మండలంలో తాహసిల్దార్ లు, ఉప తాసిల్దారులు గ్యాస్ ఏజెన్సీ లను తనిఖీ చేసి స్టాక్ నిలువలు పరిశీలించి గ్యాస్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హోటళ్లు, తోపుడు బండ్లు, వాణిజ్య అవసరాలకు గృహ వినియోగదారులకు సంబందించిన గ్యాస్ సిలిండర్ వాడుతున్నట్లు గుర్తించి వారిపై అత్యవసర చట్టం 1955 ప్రకారం వెంటనే కేసు నమోదు చేయాలని ఆదేశించారు. గ్యాస్ సరఫరా బుకింగ్ సమస్యకు సంబంధించిన సమస్యలు ఎదురైతే మడకశిర రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ నంబర్ 9110388571 కు గ్యాస్ వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఆగళి శ్రీసాయి ధత్త ఇండెన్ గ్రామీణ వితారక్ ద్వారా 360 సిలిండర్లు మడకశిర పద్మశ్రీ ఇండెన్ సర్వీస్ ద్వారా 342,గుడిబండ శ్రీ విష్ణు ప్రియా గ్యాస్ ద్వారా 342,అమరాపురం సాయి దుర్గా సర్వీస్ ద్వారా 342,మొత్తం 1386 సిలిండర్లు శనివారం పంపిణి చేసినట్లు ఆర్డీవో ఆనంద్ కుమార్ తెలిపారు.



# తెదేపా ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

*మండల తెదేపా అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప..*
*సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప ..*
*మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్..*
*క్లస్టర్ ఇంచార్జి బాలేపల్లి రాజు ..*
*జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ్ ..*







**గుడిబండ ( తెలుగోడు), మార్చ్ 28:**
మడకశిర పట్టణంలోని ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం వేడుకలను విజయవంతం చేయాలని మండల తెదేపా కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ్, క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా తెదేపా అధ్యక్షుడు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచాయితీ కేంద్రంలో ఉదయం 8 గంటలకు తెదేపా జెండాను ఆవిష్కరించి 9 గంటలకు మండల కేంద్రమైన గుడిబండలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించి అనంతరం మడకశిరలో 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి నాయకులు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా మడకశిర పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి ఊరేగింపుగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు జరుగు తెదేపా ఆవిర్భావ దినోత్సవం సమావేశానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.





# రైతు మారాలి!

రైతు తన ఉత్పత్తులకు తానే ధర నిర్ణయం చేసుకొని అమ్ముకొనే వ్యాపారస్తుడిలా మారిపోవాలి,అంటే నాణ్యత లేని ఉత్పత్తులను వినియోదారులకు కట్టబెట్టడం కాదు,పరిశ్రమలలో ఉత్పత్తి చేసిన వస్తువుకు గిరాకీ లేకపోతే ఆ పరిశ్రమ యజమాని ధర వచ్చేవరకు నిలువ చేసుకొని ఎలా లాభదాయకమైన ధరకు అమ్ముకుంటాడో,రైతు కూడా తాను ఆరుగాలం కష్టపడి పండించిన పంటను లాభదాయకమైన రేటు వచ్చేవరకు ప్రాసెస్ చేసి, నిలువ చేసుకొని అమ్ముకోవడం అనే సరికొత్తగా యన మైండ్ సెట్ మార్చుకోవడం,అందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తీసుకోవడం.



నేడు దేశవ్యాప్తంగా రైతులు లాభదాయకమైన రేటు,ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్,అప్పుల రద్దు, ఎరువుల సబ్సిడీ,ఉచిత విద్యుత్తు లాంటి డిమాండ్లతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే ఉద్యమాలు దశాబ్దాలుగా ప్రాణాలకు తెగించి కొనసాగిస్తున్నా, అభివృద్ధి చెందుతున్న మనలాంటి దేశాలలో ప్రభుత్వాల నుండి తగినంత స్పందన లేదు.

ఇలాంటి విపత్కర పరిస్థితులలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకొని,రైతు గౌరవంగా బ్రతికే సరికొత్త విధానాల వైపు మల్లాలి. అలాంటిదే మహారాష్ట్రలోని నాసిక్ కేంద్రంగా ఏర్పాటు చేసిన సశ్యాద్రి ఫామ్స్. తొందరగా చెడిపోయే పండ్లు,కూరగాయలు పండించే రైతులు సంగటితమై కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని,తాము పండించిన పంటలను తామే ప్రాసెస్ చేసి, నిల్వ చేసుకుని మార్కెటింగ్ చేసుకునే పద్ధతులను అనుసరించాలి.లేకుంటే భవిష్యత్తులో రైతు వ్యవసాయం నుండి బయటికి రావడమే కాకుండా తమ భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించి కనపడకుండా పోతాడు. ఫలితంగా ఆహార సమస్య తీవ్రమై దేశం సోమాలియా లాగా ఆకలి చావులతో అలమటిస్తుంది.

ఈ పరిస్థితులను సవాలుగా తీసుకున్న పండ్లు, కూరగాయలు పండించే మహారాష్ట్ర చెందిన నాసిక్ ప్రాంత రైతులు 20వేల మంది సహ్యాద్రి ఫామ్స్ పేరుతో సంఘంగా ఏర్పడి తాము పండించిన పండ్లు, కూరగాయలను వివిధ రూపాలలో ప్రాసెస్ చేసి,14 దేశాలకు ఎగుమతి చేయడం ద్వారా సదరు సహ్యాద్రి ఫామ్స్ కేవలం ఐదు సంవత్సరాలలో 1500 కోట్ల టర్నోవర్ కు చేరుకోవడమే కాకుండా వందల మందికి పని కల్పించి,అటు ప్రభుత్వం పైన ఇటు ప్రైవేటు వ్యక్తులపై ఆధారపడకుండా,దళారీల బెడద లేకుండా తాము పండించిన పంటలకు తామే మార్కెట్ ఏర్పాటు చేసుకుని లాభాల బాటలో పయనిస్తూ దేశానికే ఆదర్శంగా నిలబడ్డారు.

ఈ పద్ధతిని రైతు లోకం యావత్తు ఆదర్శంగా తీసుకోవాలి,దేశవ్యాప్తంగా ముఖ్యంగా 30 వేల కోట్లు ఖర్చుపెట్టి రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తా మంటున్న నవ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వం,పంట ఉత్పత్తి పై పెట్టే దృష్టి ముందుగా మార్కెట్ పై పెట్టే విధంగా రాయలసీమ ప్రాంత రైతులను సహ్యాద్రి ఫార్మ్స్ అనుభవంతో వారి సహకారంతో దేశవ్యాప్తంగా రైతు సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి.అందుకు ముందుగా నాసిక్ సహ్యాద్రి ఫార్మ్స్ ను రైతులతో స్టడీ టూర్ ఏర్పాటు చేసి,వారి యొక్క అనుభవాలను తీసుకొని ఇక్కడ ప్రయోగాత్మకంగా మొదలుపెట్టడం ద్వారానే హార్టికల్చర్ హబ్ సక్సెస్ అవుతుంది.లేకుంటే కాంట్రాక్టర్ల కోసం ఏర్పాటు చేసే వ్యవస్థగా మారిపోతుంది.

రైతు పండించిన పంటను ఇతరులపై ఆధారపడకుండా తామే మార్కెట్ చేసుకొనే బిజినెస్ మ్యాన్ గా రైతును తయారు చేయాలి. అత్యంత వెనుకబడిన రాయలసీమలో పండ్లు, కూరగాయలు పండిస్తున్న రైతులకు ఇక్కడ కనబడుతున్న పరిణామాలు చిత్రంగా ఉంటాయి.టమాటో పండించే రైతు నుండి కేజీ రూపాయికి కొనరు,వాహన చార్జీలు కూడా రాక రోడ్లలో పారవేస్తారు.అయినా పట్టణాలలో అదే సరుకు కేజీ 20 రూపాయలు నుండి 30 రూపాయలు అమ్ముతారు. అలాగే అరటి,మామిడి రోడ్లలో పారవేస్తే పట్టణాలలో కేజీ 50 రూపాయల నుంచి వంద రూపాయలు వరకు అమ్ముతారు,ఇదంతా దళారీల మాయ, ప్రభుత్వమే ఈ దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తుంది.

కావున ప్రభుత్వమే సహ్యాద్రి లాంటి ఫార్మ్స్ ను ప్రోత్సహించడం ద్వారా రైతులను స్వతంత్రులను చేయడంతో పాటు ప్రభుత్వం సబ్సిడీలను తగ్గించ వచ్చు.

**- కెవి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు,**
**వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక, అనంతపురం.**

# షిర్డీ సాయిబాబా ఆలయ నిర్మాణానికి భూమి పూజ

## సొంత ఆలయ నిర్మాణానికి కమిటీ నిర్ణయం.. దాతల సహకారం కోరిన ఆలయ కమిటీ సభ్యులు..

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 28 :**
బత్తలపల్లిలో షిర్డీ సాయిబాబా ఆలయ నిర్మాణానికి శనివారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. అనంతపురం రోడ్డుకు సమీపంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. మాజీ ఎంపీపీ జక్కంపూటి సత్యనారాయణ ఆధ్వర్యంలో వాస్తు పూజ, భూమి పూజలను వేదపండితులు మంజునాథ శర్మ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా బత్తలపల్లిలో పాత తహసీల్దార్ కార్యాలయంలో షిర్డీ సాయిబాబా విగ్రహాన్ని ప్రతిష్టించి భక్తులు పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోజురోజుకూ భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సొంత ఆలయం నిర్మించాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. గ్రామ పెద్దలు, ప్రజల సమ్మతితో అనంతపురం రోడ్డులోని సబ్ స్టేషన్ సమీపంలో ఆలయం నిర్మించనున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి రోమిల్, అనిల్, జక్కంపూటి నాగభూషణ, మదనాపు కొండన్న, ప్లాట్లు నారాయణస్వామి, అయ్యప్ప, నెట్టెం నాయుడు, నెట్టెం రామాంజనేయులు, వరిమడుగు ధర్మేంద్ర, గీతారెడ్డి, యశోదమ్మ, ఆశ్వరమ్మ, చెల్దారి, అక్కిం నరసింహులు, త్రిమూర్తి, కుమ్మర సాంబశివ, రామాపురం చలపతి తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి వాస్తుపూజ నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ జక్కంపూటి సత్యనారాయణ



ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహిస్తున్న వేదపండితులు మంజునాథ శర్మ

# ఘనంగా శ్రీ సిద్దా రూఢస్వామి రథోత్సవం

**అమరాపురం (తెలుగోడు), మార్చి 28 :**
మండల పరిధిలో తమడేపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డులో గుట్టపై వెలసిన శ్రీ సిద్ధరూడస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. శ్రీ సిద్ధరూడ స్వామికి అభిషేకం వివిధ రకాల పూజలు ఆలయ అర్చకులు సిద్దేశ్వర స్వామి నిర్వహించారు. సాయంకాలం శ్రీ సిద్ధరూఢ స్వామిని దేవాలయంనుండి రథం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. శ్రీ సిద్ధరూడ స్వామి ఉత్సవమూర్తిని రథంపై కూర్చోబెట్టి వివిధ రకాల పూజలు నిర్వహించారు. తమ్ముడుపల్లి వద్ద వెలిసిన పాదకట్ట వద్దకు శ్రీ సిద్ధరూడ స్వామి రథాన్ని మేళ తాళాలతో భక్తి శ్రద్ధతో లాగారు. పాదకట్ట వద్ద శ్రీ సిద్దా రూడ స్వామిని కూర్చోబెట్టి వివిధ రకాల పూజలు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నిర్వహించి, తమ మొక్కుబడును తీర్చుకున్నారు, వచ్చిన భక్తాదులకు ఉలవల గుగ్గిళ్ళను ప్రసాదంగా అందజేశారు. శ్రీ సిద్ధరూడ స్వామి రథోత్సవానికి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు రతాన్ని లాగారు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రథం లాగుతున్న మండల కన్వీనర్ కృష్ణమూర్తి , డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు



శ్రీ సిద్ధరూధ స్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం





శ్రీ సిద్ధారుడ స్వామి పూజల్లో పాల్గొన్న మండల కన్వీనర్ కృష్ణమూర్తి మండల డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు భక్తులు. భక్తులకు ప్రసాదంగా ఉలవలు గుగ్గిళ్ళు అందజేస్తున్న దృశ్యం.

# వర్కింగ్ జర్నలిస్ట్ యాక్ట్ పునరుద్ధరించాలి

## ఐజేయూ ప్లీనరీలో శ్రీనివాస్ రెడ్డి

**విజయవాడ, మార్చి 28:**
వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టాన్ని పునరుద్ధరించాలని, సత్వరమే కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు తో పాటు , మీడియా స్వాతంత్ర్యాన్ని కాపాడేందుకు కొత్త చట్టాలు తీసుకురావాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐ జేయూ) అధ్యక్షులు కె శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో జరిగిన ఐజేయూ 11వ ప్లీనరీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దాదాపు రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులకు వేతన సవరణలు జరగలేదని, దీంతో వారి పరిస్థితి అసంఘటిత రంగం కార్మికుల కంటే దారుణంగా మారిందని తెలిపారు. రాజ్యాంగంలో 4 వ స్థంభంగా పిలిచే మీడియా నేడు ముక్కలు అయిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాన్ని కేంద్ర రద్దుచేసిందన్నారు. జర్నలిస్టులను దిగజార్చడానికే నేషనల్ మీడియా కౌన్సిల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో వర్కింగ్ జర్నలిస్టులకు ఎటువంటి ప్రాతినిధ్యం లేకుండా పోయిందన్నారు. ఆర్ ఎన్ ఐ ను మార్చివేసి పి ఆర్ జి ఐ ను ఏర్పాటు చేసిందని అన్నారు. “బలమైన, స్వతంత్ర విధానం లేకుండా ప్రజాస్వామ్యం సజావుగా నడవదు. దురదృష్టవశాత్తు, మీడియాను కేవలం నిర్లక్ష్యం చేయడమే కాకుండా, వ్యవస్థపూర్వకంగా నియంత్రిస్తున్నారు,” అని ఆయన వ్యాఖ్యానించారు. పని గంటలు, నైట్ డ్యూటీ నియమాలు వంటి ప్రాథమిక అంశాలను యాజమాన్యాలు తరచుగా పట్టించుకోవడం లేదని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డిజిటల్ (సోషల్) మీడియా ఒత్తిడితో సాంప్రదాయ మీడియా క్షీణిస్తోందని, పత్రికలు, టీవీ ఛానళ్లు ప్రేక్షకాదరణ కోసం తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.

# సమాజ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత

## జీడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్ ..

**పెదకూరపాడు, మార్చి 28**
సమాజ సేవ చేయడం సామాజిక బాధ్యత అని,ఎండల తీవ్రత రోజురోజుకి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జీడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్, పెదకూరపాడు మాజీ ఎంపీపీ ఎన్ వి వి ఎస్ వరప్రసాద్ అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట వెంకట సుబ్బారావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవికాలంలో జన చైతన్య సమితి ప్రతినిధులు చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారన్నారు. స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలని మహిళలు, వృద్ధులు,చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.పెదకూరపాడు ఆర్ అండ్ బి రోడ్డు పక్కన సత్తెనపల్లి నుండి అమరావతి వెళ్లే వాహనదారులకు, పాదాచారులకు,వలస కూలీలకు,ప్రయాణికులకు ఈచలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ చలివేంద్రం ద్వారా తాగునీరు అందించటం పాటు మజ్జిగ, నిమ్మరసం,ద్రాక్ష రసం, రాగిజావతో పాటు వారానికి మూడు సార్లు వాహనదారులకు, పాదాచారులకు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,కొర్రపాటి వెంకటేశ్వర్లు,షేక్ సుభాని, కొర్లకుంట శ్రీనివాసరావు, బెజ్జం నాగేశ్వరరావు, స్వరూప్, దారా ఫ్రాన్సిస్ తదితరులు ఉన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం




చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం



# నేడు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

### డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి..

**అమరాపురం (తెలుగోడు), మార్చి 28 :**
ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండలంలో ఉన్న డీలర్లు ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు నిర్వహించాలని మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పే స్వామి తెలిపారు. అమరాపురం మండలంలోని డీలర్లు మడకశిర ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగే వేడుకలకు తప్పక హాజరు కావాలన్నారు.





# నేడు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

### మండల కన్వీనర్ కృష్ణమూర్తి.. ప్రధాన కార్యదర్శి నాగరాజు..

**అమరాపురం (తెలుగోడు), మార్చి 28 :**
ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు అమరాపురం మండలంలో ప్రతి పంచాయతీలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించాలని మండలకన్వీనర్ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు కోరారు. ఆదివారం ఉదయం 8 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరించాలన్నారు. అనంతరం అమరాపురం మండల కేంద్రానికి 9 గంటలకు తరలిరావాలని అమరాపురం లో ఇదే కార్యక్రమాన్ని ముగించుకొని మడకశిర క్యాంప్ ఆఫీస్‌లో జరిగే పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని కోరారు.



ఆర్థిక సాయం అందిస్తున్న టిడిపి నేతలు

# ఏమెలమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

### తెలుగుదేశం పార్టీ నాయకులు..

**ఉదయగిరి /కొండాపురం (తెలుగోడు), మార్చి 28 :**
కొండాపురం మండలం తూర్పు ఎర్రబల్లి గ్రామంలోని ఎస్సి కాలనీకి చెందిన మందా ఏమెలమ్మ గుండె పోటుతో హార్ట్ మృతి చెందారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలు మేరకు కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆమె కుటుంబానికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు శ్రీకాంత్, బాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని అందులో భాగంగానే మన శాసనసభ్యులు కాకర్ల సురేష్ నిత్యం పేద బడుగు బలహీన వర్గాలకు ఆపదలో ఉన్న వారిని ఆదుకోటమే లక్ష్యంగా నిరంతరం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఏ ఆపద వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోదేపల్లి శ్రీకాంత్,వేముల బాలకృష్ణ, నరాల రమణారెడ్డి, అకుమల్లి ఇబ్రహీం,మండవ కృష్ణ,వినయ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ వెలుగోటి కొండయ్య బండారు స్వామిదాసు,ఏసు,మందా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన ఐజేయూ 11వ ప్లీనరీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలుకుతున్న మంత్రి పార్థసారథి, శ్రీనివాసుల రెడ్డి

# రిషబ్‌శెట్టి సంచలన నిర్ణయం



దక్షిణాది సినీ పరిశ్రమలో సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. రిషబ్ శెట్టి చేసిన పని ఇప్పుడు టాలీవుడ్, సాండల్‌వుడ్ ఇండస్ట్రీల్లో హాట్ టాపిక్‌గా మారింది. తనకు బ్రేక్ ఇచ్చిన నిర్మాణ సంస్థతో పాటు అత్యంత సన్నిహితులను కూడా సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేయడం సంచలనంగా మారింది. ప్రత్యేకంగా 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ అధికారిక ఖాతాను రిషబ్ శెట్టి అన్‌ఫాలో చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఆ సంస్థ అధినేత విజయ్ కిరగందూర్ వ్యక్తిగత ఖాతాను మాత్రం ఇంకా ఫాలో అవుతుండటం గమనార్హం. దీంతో సమస్య సంస్థతోనా? లేక నిర్వహణతోనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.


ఇది మాత్రమే కాదు, కన్నడ ఇండస్ట్రీలో తనకు అత్యంత సన్నిహితుడైన రాజ్ బి. శెట్టిను కూడా రిషబ్ అన్‌ఫాలో చేయడం మరింత చర్చనీయాంశమైంది. వీరిద్దరూ కలిసి ఎదిగిన స్నేహితులు కావడంతో ఈ పరిణామం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అదేవిధంగా 'కాంతార' చిత్రంలో నటించిన రుక్మిణి వసంత్‌ను కూడా అన్‌ఫాలో చేయడం ఊహాగానాలకు తావిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నెటిజన్లు వివిధ కోణాల్లో చర్చిస్తున్నారు. ఇది నిజంగానే వ్యక్తిగత విభేదాల ఫలితమా? లేక కొత్త సినిమా ప్రమోషన్ కోసం వేసిన స్ట్రాటజీనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే, రిషబ్ శెట్టి కెరీర్ ప్రస్తుతం పీక్స్‌లో ఉంది. కాంతార సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా జై హనుమాన్ చిత్రంలో హనుమంతుడి పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో నటించేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సక్సెస్ సమయంలో టీమ్ సభ్యులను సోషల్ మీడియా నుంచి దూరం పెట్టడం వెనుక అసలు కారణం ఏమిటనేది ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. రిషబ్ శెట్టి ఈ అంశంపై స్పందించే వరకు ఈ సస్పెన్స్ కొనసాగడం ఖాయం.

# వరుణ్‌తేజ్ కొత్త సినిమాకు పవన్ క్లాప్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, ఆయన సోదరి నిహారిక కొణిదెల నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'బరి' శనివారం ఘనంగా ప్రారంభమైంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు యువ దర్శకుడు యదువంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అట్టహాసంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ను ఆశీర్వదించారు. ముహూర్తపు సన్నివేశానికి పవన్ కళ్యాణ్ స్వయంగా క్లాప్ కొట్టడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ భావోద్వేగానికి లోనవుతూ, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా పవన్ కళ్యాణ్ హాజరై ఆశీర్వదించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. మెగా ఫ్యామిలీ మొత్తం ఒకే వేదికపై కనిపించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలు, వాస్తవిక కథలు అంటే మలయాళ సినిమాల వైపు చూస్తారనే అభిప్రాయం ఉందని, తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప కంటెంట్ ఉందని, మన సంస్కృతి, మన విలువలను ప్రతిబింబించేలా సినిమాలు తెరకెక్కించగల సామర్థ్యం తమకుందని దర్శకుడు యదువంశీ స్పష్టం చేశారు. గతంలో కొత్త కాన్సెప్ట్‌లతో తెలుగు సినిమాలు సక్సెస్ సాధించిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేస్తూ, 'బరి'తో ప్రేక్షకులను కొత్త అనుభూతి కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదు వంశీ, మొదటి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా 'బరి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ వాలీబాల్ ప్లేయర్ పాత్రలో కనిపించనుండటం విశేషం. సంక్రాంతి 2027 కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# అక్షయ్‌ఖన్నాకు ప్రశాంత్ గ్రీటింగ్స్



బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా కేవలం తన నటనతోనే మాట్లాడతారని, ఆయనతో కలిసి పనిచేయడం తనకు దక్కిన గౌరవమని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రశాంత్ వర్మ ప్రత్యేక పోస్ట్‌ను పంచుకున్నాడు. నిజమైన టాలెంట్‌కు అరుపులు అవసరం లేదని నిరూపించే నటుడు అక్షయ్ ఖన్నా. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, పెర్ఫార్మెన్స్ ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన క్లాస్‌ను చాటుతాయని ప్రశాంత్ వర్మ కొనియాడారు. అలాగే ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న 'మహాకాళి', 'అధీర', మరియు 'జై హనుమాన్' చిత్రాల గురించి త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు. అక్షయ్ ఖన్నా ప్రస్తుతం ప్రశాంత్ వర్మ నిర్మిస్తున్న 'మహాకాళి' చిత్రంలో అసుర గురువు 'శుక్రాచార్యుడి' పాత్రలో నటిస్తున్నారు. ఇది ఆయనకు తెలుగులో తొలి చిత్రం కావడం విశేషం. ప్రస్తుతం అక్షయ్ ఖన్నాకు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయిందని, అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చిందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రశాంత్ వర్మ క్రియేట్ చేస్తున్న ఈ మైథలాజికల్ యూనివర్స్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

# ఈ వేసవికీ రానట్టేనేమో..!




కోట్లాది మంది అభిమానుల ఆరాధ్య దైవం.. బాక్సాఫీస్ రికార్డుల రారాజు.. ఇళయదళపతి విజయ్ నటిస్తున్న ఆఖరి చిత్రం 'జననాయగన్'. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తూ సినిమా రంగానికి వీడ్కోలు పలుకుతున్న వేళ, తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన సినిమాగా ఇది తెరకెక్కింది. అయితే, ఇప్పుడు ఈ సినిమా చుట్టూ వినిపిస్తున్న వార్తలు ఫ్యాన్స్‌ను కలవరపెడుతున్నాయి. ఇప్పటికే సంక్రాంతి సీజన్‌ను మిస్ చేసుకున్న ఈ చిత్రం అతి పెద్ద సీజన్ అయిన సమ్మర్ సీజన్‌ను కూడా మిస్ చేసుందనే వార్తలు వినిపిస్తున్నాయి. హెచ్. వినోద్ దర్శకత్వంలో, కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దీనికి తోడు, తెలుగులో సూపర్ హిట్ అయిన బాలకృష్ణ భగవంత్ కేసరి రీమేక్‌గా రావడం మరో హైలెట్. పూజా హెగ్డే హీరోయిన్‌గా, మమితా బైజు కీలక పాత్రలో నటిస్తుండటంతో ఈ క్రేజ్ రెట్టింపు అయింది. ముఖ్యంగా విజయ్ రాజకీయాల్లోకి వెళ్లే ముందు వస్తున్న లాస్ట్ ఫిలిం కావడంతో, ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టిస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

వాస్తవానికి ఈ సినిమా సంక్రాంతి కానుకగా థియేటర్లలో సందడి చేయాల్సి ఉంది. కానీ సెన్సార్ బోర్డు అభ్యంతరాలు, టెక్నికల్ ఇబ్బందుల వల్ల సంక్రాంతి రేస్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అప్పటి నుండి మూడు నెలలు గడిచినా రిలీజ్ ఊసే లేదు. దీనితో పాటు ఇటీవల సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయని వార్తలు వచ్చినా, మేకర్స్ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడం అభిమానులను గందరగోళానికి గురి చేసింది.

# సిద్ధార్థ్ రాయ్ హీరోగా అరంగ్రేట్రం

సిద్ధార్థ్ రాయ్' చిత్రంలో హీరోగా అరంగేట్రం చేసి ఆకట్టుకున్న బాలనటుడు, హీరో దీపక్ సరోజ్, ఇప్పుడు హరి హరన్ గోధగాని దర్శకత్వంలో తన రెండవ చిత్రానికి సిద్ధమవుతున్నాడు. శ్రీ లక్ష్మీ నరసింహ ఆర్ట్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 1గా శ్రీహరి తన్నీరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో దీపక్ సరోజ్ సరసన అనైరా గుప్తా, దీప్సిక హీరోయిన్లుగా నటిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా, చిత్ర బృందం టైటిల్, ఫస్ట్-లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. శ్రీమహా విష్ణు' అనే టైటిల్‌తో వస్తున్న ఈ రొమాంటిక్ ఫస్ట్ లుక్, హీరో హీరోయిన్ మధ్య ఒక లవ్లీ మూమెంట్‌ని ప్రజెంట్ చేస్తోంది. సున్నితమైన ఆయిల్ పెయింటింగ్ స్టయిల్‌లో అందంగా డిజైన్ చేసిన ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. 'ప్రతి హృదయానికీ ఒక కథ ఉంటుంది' అనే ట్యాగ్‌లైన్ ఒక సున్నితమైన ప్రేమకథ ఉందని సూచిస్తుంది. 'శ్రీమహా విష్ణు' ప్రేమ, బాధ్యత, ఆత్మశోధన వంటి అంశాలను ప్రజెంట్ చేసే ఒక మంచి ప్రేమకథగా తెరకెక్కుతోందని, ఇందులో దీపక్ సరోజ్ ఒక యువ చిత్రకారుడి పాత్రను పోషిస్తున్నాడని, ఈ పాత్ర ఎమోషనల్ డెప్త్‌తో సరికొత్తగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. అత్యున్నత నిర్మాణ, సాంకేతిక ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం షూటింగ్ మొత్తం పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ విషయాన్ని దర్శకుడు హరి హరన్ గోధగాని చెబుతూ, 'ఈ సినిమా నేటి ప్రేక్షకులు, ముఖ్యంగా యువత ఎక్కువగా కనెక్ట్ అయ్యే అన్ని అంశాలతో రూపొందింది. ప్రేమను వేడుకలా చూపిస్తూ, కుటుంబ విలువల ప్రాముఖ్యతను కూడా సున్నితంగా తెలియజేస్తుంది' అని అన్నారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.